
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 06, జనవరి 2024 16 పేజీలు

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



16లో...

## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట



ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య 16లో...

ఆలేరు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్ద పీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వై.ఎస్.ఎన్.గార్డెన్‌లో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం జనగామ నియోజకవర్గంలోని బొజ్జ సంధ్యారెడ్డి పెంబర్తి గ్రామంలో ది మదర్ ఎడ్యుకేషన్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తన సొంత ఖర్చులతో కుట్టుమిషన్‌లను అందజేశారు.

## తగ్గిన ఉష్ణోగ్రతలతో
# పెరిగిన చలి



16 లో..

- జ్వరాల బారిన పడుతున్న జనం
- వాతావరణంలో మార్పుతో తీవ్రమైన చలి తీవ్రత
- ఆసుపత్రులకు క్యూ కడుతున్న ప్రజలు

ప్రభాతవార్త,సూర్యాపేట: ఒక్కసారిగా రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి. రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. తీవ్రమైన చలిని యువతతో పాటు వృద్ధులు కూడా తట్టుకోలేని పరిస్థితి. పగటి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. ఉదయం 10 గంటల వరకు చలి తీవ్రత ఉంటుంది. సాయంత్రం 5 అవగానే చలి ప్రారంభమవుతుంది.

కొత్త ఓటర్ లీస్ట్ ప్రకారమే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

ప్రతి గ్రాడ్యుయేట్ మళ్లీ ఓటు నమోదు చేసుకోవాల్సిందే

ఫారం-18 ద్వారా ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం

# మరో చాన్స్



2 లో..

ప్రభాతవార్త, నల్లగొండ : కొత్త ఓటరు జాబితాతోనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్నారు. వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీకి ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. గత ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించింది. దీంతో గతంలో జరిగిన ఎన్నికల ఓటర్ల జాబితాతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

## తెలంగాణ వాసులు ప్రయాణించొచ్చు

### జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్



16లో...

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసి బస్సులలో బాలికల, మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఉచిత ప్రయాణం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముద్రణ చేసిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్ కార్డ్ కూడా చూపించి ప్రయాణం చేయవచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు



నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

16లో...

కట్టంగూర్, ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీతోనే పేదలకు అన్ని విధాలుగా మేలు చేకూరుతుందని నకిరేల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచి చెనగోని సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

# గ్రామాల బాట పట్టిన మంత్రి తుమ్మల





**తండాల్లో ప్రజలతో మమేకం**

**గ్రామసభల్లో ఆకస్మిక తనిఖీలు**

**ప్రజాపాలన దరఖాస్తులు పరిశీలన**

**సూర్యాతండా, రాంక్యాతండా, శివాయిగూడెం సందర్శన**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 05:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం గ్రామాల బాట పట్టారు రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా రఘునాథపాలెం మండలం నుంచి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్న గ్రామ సభలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. తొలుత మండల పరిధిలోని రాంక్యతండ, సూర్యాతండాల్లో గ్రామసభల వద్దకు చేరుకున్న మంత్రి అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో ఏర్పాటుచేసిన సభల్లో పాల్గొన్న తుమ్మల ఏలాంటి హంగు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా అక్కడవున్న ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలుకరించి ప్రభుత్వం చేపట్టనున్న ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజాపాలన ప్రజల వద్దకే తీసుకువెళ్లాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ సభల్లో రాజకీయాలకతీతంగా ప్రతిఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల మీదే ఆధారపడా ఉందన్నారు. ప్రతి దరఖాస్తుదారుడికి రశీదు తప్పనిసరిగా అందచేయడంతో పాటు వాటిని లబ్దిదారులు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులను పలుసమస్యలు గ్రామస్తుల సమక్షంలో ప్రస్తావించిన తుమ్మల వాటి పరిష్కారం దిశగా చొరవ తీసుకోవాలని అక్కడికక్కడే ఆదేశించారు అనంతరం శివాయిగూడెం గ్రామంలో డ్రాగన్‌ఫ్రూట్ తోటను రైతులతో కలిసి పరిశీలించారు. ఇక్కడి రైతులతో పంట పెట్టుబడి, దిగుబడి తీరుతెన్నులను మంత్రికి వివరించారు. తుమ్మల సుడిగాలి పర్యటన చేయడంతో అధికారులు హైరానపడ్డారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో రాఘవరపు రామకృష్ణ, తాహశీల్దార్ లూథర్‌విల్సన్, మండల ప్రత్యేక అధికారిణి విజయకుమారి నాయకులు యండి జావీద్, తేజావత్ వెంకన్న, లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు ,సొసైటీ అధ్యక్షులు తాతా రఘురామ్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు యంపిటీసీలు పాల్గొన్నారు.

# మరో చాన్స్

(మొదటి పేజీ తరువాయి..)

**ఫిబ్రవరి 6 వరకు..**

2023 డిసెంబర్ 30వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవచ్చు. ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ కూడా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి, ఫారం-18 ద్వారా ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 21 వరకు పరిశీలిస్తారు. మార్చు 14 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఓటరు తుది జాబితాను ఏప్రిల్ 6వ తేదీన ప్రకటిస్తారు.

**పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామాతో..**

2021 మార్చిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపొందారు. అయితే ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గెలుపొందారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదల చేసింది. అలాగే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కోసం ఎన్నికల సంఘం అర్హతలను ప్రకటించింది. డిగ్రి లేదా ఇంజనీరింగ్ డిగ్రీ లేదా అందుకు సమాన కోర్సు పూర్తి చేసి 2023 నవంబర్ 1వ తేదీ నాటికి మూడేళ్లు నిండి ఉండాలి. వీరు మాత్రమే పట్టభద్రుల ఎన్నికల ఓటు నమోదుకు అర్హులుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఇందుకు కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు.

## కామ్రేడ్ మిర్యాల వెంకటేశం మృతి

### పలువురి నివాళులు



**నకిరేకల్, జనవరి 5,ప్రభాతవార్త**

కామ్రేడు నర్రా రాఘవరెడ్డి సహచరుడు స్వాతంత్ర సమరయోధుడు అమరజీవి కామ్రేడ్ మిర్యాల వెంకటేశం తాటికల్ మాజీ సర్పంచి, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు అమరులైనారు. వారి పార్థివదేహంపై సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఎర్రజెండాను కప్పి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల,చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగంజి మురళి,జిల్లా కమిటీ మెంబర్ బొజ్జ చిన్న వెంకులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, యానాల కృష్ణారెడ్డి, మరియు మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఒంటెపాక కృష్ణ ,ఏర్పుల తాజేశ్వర్, సాకుంట్ల నరసింహ ,కొప్పుల అంజయ్యగౌడ్, గింజల లక్ష్మి,గందమల్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలను పరిశీలించిన భద్రాచలం ఆర్డిఓ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం మండలంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలను భద్రాచలం ఆర్డిఓ మంగీలాల్ శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని కొత్తపల్లి, చిన్ననల్లబల్లి గ్రామపంచాయతీలలో జరుగుతున్న గ్రామసభలను సందర్శించి, ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందికి తగు సూచనలను, సలహాలను అందించారు. ఇది ఇలా ఉండగా దుమ్ముగూడెం మండలంలో 7వ రోజు చిన్ననల్లబెల్లి, కొత్తపల్లి, పర్ణశాల, సింగవరం, డబ్ల్యూఎల్ రేగుబల్లి గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయి. శుక్రవారం జరిగిన గ్రామసభలలో ప్రజల వద్ద నుండి 2120 దరఖాస్తులు స్వీకరించినట్లు దుమ్ముగూడెం మండల అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రావు, ఎంపీడీఓ జి.ముత్యాలరావు, ఎంఈఓ సున్నం చంద్రయ్య, ఎవో నవీన్ కుమార్, ఏఈలు శ్రీరాం రాజ్ స్రుహస్, ఎంపీపీ రేసు లక్ష్మీ, జెడ్పిటిసి తెల్లం సీతమ్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పటిష్ట పర్యవేక్షణ, భద్రత నడుమ దరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలి



**- డేటా ఎంట్రీ పూర్తయ్యేంత వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు లేవు**

**- ఏ ఒక్క దరఖాస్తు కూడా నమోదు కాకుండా ఉండటానికి వీల్లేదు**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, జనవరి 5 – ప్రభాతవార్త:** పటిష్ట పర్యవేక్షణ భద్రత మధ్య ప్రజాపాలన ధరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం నుంచి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ప్రజాపాలన ధరఖాస్తులు డేటా ఎంట్రీ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ… రెండు షిఫ్టుల్లో నమోదు ప్రక్రియ చేపట్టాలని, గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వారీగా టీములు కేటాయించాలని చెప్పారు. ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టేందుకు లాగిన్స్ కేటాయించినట్లు చెప్పారు. ధరఖాస్తులో ఉన్న అన్ని వివరాలు నమోదు చేయాలని, ఇతరత్రా వివరాలు నమోదు చేయొద్దని, ప్రతీరోజు డేటా ఎంట్రీపై నివేదికలు అందజేయాలని చెప్పారు. ధరఖాస్తులు డేటా ఎంట్రీ పూర్తి అయ్యేంత వరకు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతించవద్దని, ఆపరేటర్లు, కంప్యూటర్లు ఏర్పాటుకు గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల వారీగా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. శుక్రవారం జరిగిన గ్రామసభల్లో 51 పంచాయతీలు, 26 మున్సిపల్ వార్డుల నుంచి 46,470 గృహాల లబ్దిదారుల నుంచి 49,257 ధరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. డిసెంబర్ 28న ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభల్లో 441 గ్రామ పంచాయతీలు, 104 మున్సిపల్ వార్డుల్లో మొత్తం 3,09,797 గృహాల నుంచి 2,91,827 ధరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, జెడ్పీ సీఈవో విద్యాలత, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, సహకార అధికారి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు సమిష్టిగా ముందుకెళ్దాం

**కొత్తగూడెం, జనవరి 5 – ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ ఈ ఏడాది నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనలో ప్రతీ రోజు విలువైందని, ఇందుకోసం ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సంస్థ సీఎండీ బలరాం స్పష్టం చేశారు. దేశ ఇంధన అవసరాలు రానున్న వేసవి కాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండేందుకు వీలుగా రోజుకు 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలని ఆదేశించారు. నూతన సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో పాటు వివిధ విభాగాలజీఎంలు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో పాలొనగని దిశానిర్దేశం చేశారు. ఉత్పత్తి, అడ్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్టు సహా కంటిన్యూయస్ మైనర్లు, సీహెచ్‌పీలపై సమీక్ష చేయడంతో పాటు సంస్థ పురోభివృదినదపై దిశానిర్దేశం చేశారు. అంతకుముందు ఈ ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల కాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ తొలగింపు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే బొగ్గు ఉత్పత్తిలో 5.15 శాతం వృద్దితో 49.66 మిలియన్ టన్నుల రవాణాలో 8 శాతం వృద్దితో 51 మిలియన్ టన్నులు, ఓబీ తొలగింపులో 6 శాతం వృద్దితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేరకు లక్ష్యాలను సాధించినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తితో రానున్న మూడు నెలల్లోనూ సమిష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో డైరెక్టర్లు సత్యనారాయణరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఈడీ జే.ఆల్విన్ పాల్గొన్నారు.

# పీఆర్‌టీయు టీఎస్ క్యాలెండర్ అవిష్కరించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:

పీఆర్‌టీయు టీఎస్ అనుముల, పెద్దవూర, తిరుమలగిరి, త్రిపురారం, గుర్రంపోడు, నిడమనూరు మండలాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికికృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దేవులపల్లి వెంకటసాయి ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి, కోమటిరెడిన్ద నర్సింహారెడ్డి, మేకల జోరెడ్డి, కీసరయుగేందర్‌రెడ్డి, గుర్రం రవి, దండా వీరారెడ్డి, నరందాస్ దుర్గాప్రసాద్, మేకల అన్నపురెడ్డి, మొక్క పరుశురాంగౌడ్, అవుల మధు, పాంపాటి శ్రీనివాస్, కోప్పోజు శ్రీనివాసాచారి, ధనావత్ కిశోర్, తల్లమల్ల పరమేష్, కొంగరి సత్యనారాయణ, నెమలి వెంకట్‌రెడ్డి, పాంపాటి అరవింద్‌కుమార్, జటావత్ చంద్రుడునాయక్, వెంకటయ్య, పులిజాల విష్ణు, సక్రునాయక్, పాపిరెడ్డి, శ్రీనివాస్, మారం రవీందర్, సుబ్బారావు, చెన్ను వెంకట్‌రెడ్డి, మల్లయ్య, లోక్‌నాథ్, అహ్మద్, మందా సైదులురావుగౌతమ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే దిశలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలు శుక్రవారం స్థానిక 17,18వ వార్డుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రజంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వంలో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ్య, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, నాయకులు పెద్దగోని రమేష్‌గౌడ్, వీరమల్ల సత్తయ్య, తడక అమర్, రహీం, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఆరీఫ్, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.



# హాలియాలో అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ

హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:



అయోధ్య రామ మందిరం తీర్థ క్షేత్రంనుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతల కలశాలు హాలియా కేంద్రంగా పెద్దవూర, తిరుమలగిరి, అను ముల మండలాల్లోనిగ అన్ని గ్రామాలకు అందజేశామని నాగార్జునసాగర్ నియోజకవర్గ అర్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ బొమ్మపాల కోటేష్, రాయప్రోలు మురళి గురుస్వామి తెలిపారు. హాలియాలో శుక్రవారం అక్షింతలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. 150 గ్రామాల్లో ఈకార్యక్రమం నడుస్తోందని జనవరి 15వ తేదీ వరకు వితరణచేస్తామని తెలిపారు.

# కబడ్డీ పోటీలకు ఎంపికైన జెడ్‌పీహెచ్‌ఎస్ విద్యార్థి

హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:

ఈనెల 7వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలో జరగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తగుళ్ల కార్తీక్ ఎంపికయ్యాడు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 17 సంవత్సరాల బాలుర విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. కార్తీక్ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోడుమూరు వెంకట్‌రాంరెడ్డి,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# విద్యా ప్రమాణాలను పెంచేదుకు నిరంతర కృషి : డిఇఓ

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 5 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యాలయాల్లో రాజీలేని కృషితో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతర కృషి చేయడం జరుగుతుందని డిఇఓ కె.నారాయణరెడ్డి అన్నారు. నారాయణపురం మండలంలోని పలు తండాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన శుక్రవారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. వెంకంబావితండాలోని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన సమయంలో పాఠశాలలో ప్రార్థనా సమయంలో ఒక్కరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండటంతో మరో ఉపాద్యాయుడికి ఒక్కరోజు వేతకం మినహాయించడంతో పాటు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే మండలంలోని కొర్రతండా, కడీలబావితండా, పొర్లగడ్డ తండా, డాకుతండా పాఠశాలలను ఏక కాలంలో ఉదయం సమయంలో తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వాహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నూరు శాతం హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ శ్రీధర్ తదితరులున్నారు.

# హాలియా వాసికి ఉస్మానియా డాక్టరేట్

హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:



హాలియా మున్సిపాలిటీ ఎస్సీకాలనీకి చెందిన బద్దెపాక ప్రసాద్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా బద్దెపాక ప్రసాద్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం లో పూర్వ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో. ఎస్,రామచంద్రం పర్యవేక్షణలో నెట్ జెర్ ఫ్లో ప్రైవసీ ప్రెసెర్వింగ్ అండ్ హ్యాండ్లింగ్ వుల్నేరబిలిటిస్ అఫ్ స్మార్ట్ కాంట్రాక్ట్స్ ఓవర్ బ్లాక్చైన్ అనే అంశం మీద పరిశోధన గ్రంథాన్ని సమర్పించగా తనకు డాక్టరేట్ వచ్చిం దని తెలిపారు. అదే విధంగా వివిధ జాతీయ, అంతర్ జాతీయ స్థాయిలో జర్నల్స్‌రాసినట్లు తెలిపారు. ఈసందర్భంగా తనకు చిన్నప్పటి నుంచి ఎంతగానో ప్రోత్సహించిన గురువులు కె.రవికుమార్‌రెడ్డి, వై.రాంబాబు, ఎం.దేవేందర్, సీహెచ్ సైదిరెడ్డి, అర్.అశోక్‌కుమార్, కె.లక్ష్మణ్,, ఈ.లింగయ్య, తాళ్లపల్లి మధు, స్నేహితులు కె.కొండల్, పి.రాంబాబు, ఎన్.సైదులు, బి.మొగలయ్య, పి.లాజర్, పి .నగేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. డా.బి.అర్. అంబేద్కర్ మార్గంలో సమాజ వృద్ధికి తనవంతుకృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణ

చండూరు,5జనవరి,ప్రభాతవార్త:



నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసి) ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కొనసాగుతోంది. ఆ సంస్థ సెంట్రల్ ఇన్చార్జ్ ఎస్డి అఫ్రోజ్ డిసెంబర్ 30న ఉచిత నైపుణ్య శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు అర్హత కలిగిన వ్యక్తులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు.ఈ శిక్షణకు 18నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణలో అభ్యర్థులకు ప్రభుత్వం జారీ చేయబడిన 15 రోజుల శిక్షణ సమయంలో భోజన సదుపాయం, హెల్మెట్, స్టేషనరీ ఐటెమ్స్ , హ్యాండ్ బ్యాగ్ ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ 15 రోజులు విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు రూ.4500తోపాటు సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల లేబర్ కార్డు భవన నిర్మాణ కార్మికులు 9059464647నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.ఆయన వెంట శివాజి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెనగాని శేఖర్, శిక్షణ అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం

చండూరు,5జనవరి,ప్రభాతవార్త:



ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీల ధరఖాస్తుల పంపిణీ, స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా గుండ్రపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తు ఫారాలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కురుపాటి గణేష్ గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

చౌటుప్పల్, జనవరి 5 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం ఎల్లగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలపై లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సర్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రంలో మండల ప్రత్యేక అధికారిణి శ్రీలక్ష్మి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, ఆర్ఐ సుధాకర్‌రావు, ఉప సర్పంచు సాయిరెడ్డి బుచి చ్చరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కమలాకర్, టి.రేఖ, అనుష, భవాని, నీరజ, సంతోష, శ్రీలత, చందన, క్రిష్ణవేణి నవ్య తదితరులున్నారు.

# ఆయోధ్య అక్షింతలు, చిత్రపటం గడపగడపకు అందజేత

చండూరు,5జనవరి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో అయోధ్య శ్రీరాములవారి దేవాలయం నుండి వచ్చిన అక్షింతలు, మందిర చిత్రపటం, ఆహ్వాన పత్రికలను శుక్రవారం గ్రామంలోని ప్రతి గడపగడపకు చేర్చడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంచికంటి రాణి వెంకటరమణ, గిరి, శ్రీనివాస్, నరసింహ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.




## పత్రికా ప్రకటన

**డాక్యుమెంట్ పోయినది**

కోదాడ పట్టణంలోని నా ప్లాట్ కు సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నెంబర్( 910/210 8.2.2010) కే శ్రీనివాసరావు పేరు మీద గల వర్జినల్ డాక్యుమెంట్ పట్టణం నుండి శ్రీరంగాపురం కు వెళుతుండగా జారిపడిపోయినది దొరికిన వారు

జంగాల వెంకటరెడ్డి 98484 31669 కు తెలియపరచగలరు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నడిగూడెం, జనవరి 5 (ప్రభాతవార్త)

మండలంలోని సిరిపురం గ్రామంలో పలు అభివృద్ది నిర్మాణ పనులను శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రారంభించారు. నల్లగొండ ఎంపి నిధులు రూ. 5 లక్షలు మంజూరు కాగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అదే విధంగా శ్రీరంగనాయకుల స్వామి నూతన దేవాలయ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్దికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. ఆలయ నిర్మాణ పనులను సాధ్యమైనంత తొందరలో పూర్తిగావించాలన్నారు. దేవాలయాల అభివృద్దికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మించుకోవాలన్నారు. ప్రజాపాలన గ్రామసభలను పరిశీలించారు. ధరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి శెట్టి జ్యోతి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.






## అర్హులందరికీ లైసెన్స్ ఇప్పించేందుకు కృషి

మునగాల, జనవరి 5 (ప్రభాతవార్త)



రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో అర్హులందరికీ లైసెన్స్‌లు ఇప్పించేందుకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కెవిఎల్‌ఎన్ ప్రసాద్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ లేని గీత కార్మికు లందరికీ తన వంత తోడ్పాటునందిస్తానని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలు ఇప్పిస్తామని, అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్స్‌లు ఇప్పిస్తానన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో 50 మంది గీత కార్మికులు కొత్త లైసెన్స్ కోసం అప్లికేషన్ పెట్టుకున్న సందర్భంగా వారికి అప్లికేషన్స్ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి వీరేందర్, సైదులు, పోలంపల్లి బాబు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, కేశగాని నాగేశ్వరరావు, సురగాని సైదులు, బొల్లికొండ రమేష్, పోలంపల్లి వీరబాబు, సురగాని కోటేశ్వరరావు, దొంతగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతగిరి, జనవరి 5 (ప్రభాతవార్త)



టిఎస్ యుటిఎఫ్ నూతన మండల శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షునిగా మండల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా నాగజ్యోతి, గంధం కృష్ణయ్య, కోశాధికారిగా శ్రీధర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్లను నియామకం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలన్నారు. నూతన అధ్యక్షుడు మండల ఉపేందర్ మాట్లాడుతూ మండలంలో అందరి సహకారంతో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు టిఎ జనార్ధన్, సభ్యులు భావాసింగ్, హమీద్ ఉన్నారు.

## త్రిపురవరంలో ప్రజాపాలన

అనంతగిరి, జనవరి 5 (ప్రభాతవార్త)



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రజల వద్ద నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజాపాలనలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను ప్రారంభించినట్లు తెలిపారు. ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హులైన ప్రజలు సంక్షేమ పథకాలు పొందడానికి తమ ధరఖాస్తులను ప్రజాపాలనలో అధికారులకు అందజేయాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేసిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ఇక నుండి నాలుగు నెలలకొకమారు జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హత గల ప్రజలంతా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అక్షింతల పంపిణీ

నడిగూడెం, జనవరి 5 (ప్రభాతవార్త)



అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మండలానికి వచ్చిన అక్షింతల పంపిణీని రామభక్తులు శుక్రవారం నిర్వహించారు. నడిగూడెం, రత్నవరం, బృందావనపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో రామభక్తులు ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి అక్షింతలు అందజేశారు. అయోధ్య రామమందిర తీర్థ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను స్థానిక శ్రీ సాయిబాబా గుడి, రత్నవరం శ్రీ కోదండరామస్వామి ఆలయం నుండి ఊరేగింపుగా వెళ్లి అక్షింతలు అందజేశారు. అయోధ్య రామాలయం ప్రాణప్రతిష్ట అనంతరం ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించి అక్షింతలను తలపై వేసుకోవాలని రామభక్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద భక్తులు పాల్గొన్నారు.

## రికార్డులను సక్రమంగా నిర్వహించాలి


నడిగూడెం, జనవరి 5 (ప్రభాతవార్త)

మండలంలోని తెల్లబెల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్‌లోని అంశాలను ఉపాధ్యాయులు బోధించాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయు లందరికీ సెల్‌ఫోన్‌లలో స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎఫ్ఎల్ఎన్ పోస్టర్లను తరగతి గదిలో ఉంచాలని, లైబ్రరీ పీరియడ్‌ను నిర్వహించాలన్నారు. గురుకుల పాఠశాలల్లోని ఐదవ తరగతిలో ప్రవేశానికి తుది గడువు ఈ నెల 6 కావడంతో విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జయరామారావు, సిహెచ్. భిక్షం, సిఆర్‌పిలు నందిగామ రామారావు, సైదులు, రంగయ్య, ఒంకారయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, రమేష్, సుజాత, పద్మ, ఉపేందర్‌రెడ్డి, రవీందర్, రెహ్మాన్, శ్రీధర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇవి బైక్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

మునగాల, జనవరి 5 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిఅండ్‌టి చార్జింగ్ స్టేషన్, ఈవి బైక్ షోరూమ్‌ను శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్‌లో ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగం పెరగనుందన్నారు. అందు కోసం చార్జింగ్ స్టేషన్, షోరూమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఖాతాదారులు, వినియోగదారులకు నిర్వాహకులు నాణ్యమైన సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు ప్రజాపాలన ధరఖాస్తులను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ రూరల్, జనవరి 5 (ప్రభాతవార్త)



తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమంలో జైలుకెళ్లిన ఉద్యమకారులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ఆరు గ్యారెంటీల కార్యక్రమంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు గుండెపంగు రమేష్ అన్నారు. 2010వ సంవత్సరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరుగుతున్న ఉద్యమంలో జైలుకెళ్లిన గుండెపంగు రమేష్ తన యొక్క ధరఖాస్తును శుక్రవారం 34వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ధరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, జనవరి 5 ప్రభాతవార్త



2024-25 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి గాను నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈ నెల 6లోపు ధరఖాస్తులు చేసుకోవాలని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రమైన నడి గూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, సిరిపురం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. సీటు వచ్చిన విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులను తల్లిదండ్రులను కూడా కలిసి సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ. వెంకటేశ్వర్లు, రవికృష్ణ, సిహెచ్. నాగరాజు, కాంపాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

అనంతగిరి, జనవరి 5 ప్రభాతవార్త



తొలిమెట్టు కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమాన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమర్థవంతంగా అమలు చేయాలని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యా యులకు ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు గుణాత్మక విద్యనందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు బోధనోపకరణాలను ఉపయోగిస్తూ పాఠ్యాంశాలను బోధించాలన్నారు. మాసవారీ మూల్యాంకనం నిర్వహించి ప్రగతి రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. విద్యార్థుల ఫేషియల్ అటెండెన్స్ ను యాప్‌లో ప్రతిరోజు నమోదు చేయాలన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేయా న్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పొనుగోటి కోటయ్య, రిసోర్స్ పర్సన్లు హమీద్, రమేష్, శ్రీనివాసరావు, సిఆర్‌పి వెంకటరమణ, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు అర్హులంతా ధరఖాస్తులు చేసుకోవాలి

కోదాడ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులంతా ధరఖాస్తులు చేసుకోవాలని వార్డు కౌన్సిలర్ గంధం యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి లోని 34వ వార్డులో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటికే 34వ వార్డు నుండి 615 ధరఖాస్తులు అందా యని, ఇంకా ధరఖాస్తులు చేయని వారు వెంటనే ధరఖాస్తు చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రమేష్, ఆర్‌పిలు కాంపాటి పుల్లయ్య, గుండెపంగు రమేష్, కుదుముల రాంబాబు, పిడమర్తి బాబూరావు, వేముల పుల్లయ్య, నందిగామ రమేష్, గుంజ సతీష్, వేముల రామకృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు

...దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

...దాడులను ఆదిలోనే అరికట్టండి

...మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,5జనవరి,(ప్రభాతవార్త):



అధికారంలోకి వచ్చిన నాటినుండి దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని దేవరకొండ మాజీ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ ఆరోపించారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చింతపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతిలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధన్‌రాజ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దాడులను ఆదిలోనే అరికట్టాలని , దాడులు ఆపకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. బిఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడవద్దన్నారు.ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు చేరేవరకు విశ్రమించమని స్పష్టం చేశారు.బాధ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బొడ్డుపల్లి కృష్ణ, ఉన్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి -ఏఐఎస్ఎఫ్

చింతపల్లి, ప్రభాతవార్త ::




పదేళ్ళ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, నూతన ప్రభుత్వం వెంటనే సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషోద్దీన్ డిమాండ్ చేశారు. చింతపల్లి మండలంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. 1936 ఆగష్టు 12న ఏర్పడి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతి రేకంగా విద్యార్థులను, యువతి, యువకులను ఏఐఎస్ఎఫ్ ఏకం చేసింద న్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల కావాలని, సంక్షేమ హస్టళ్ళు ఏర్పాటు చేయాలని, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని, అలుపెరగని పోరా టాలు నిర్వహించిందన్నారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయి కరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఆ పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యం చేయబడిందని, నూతన ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో, కళాశాలల్లో, నెలకొన్న సమస్యలు పరిష్క రించి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డీ జావీద్, సీ.హెచ్.ప్రవీణ్, వట్టికోటి శ్రీకాంత్, శివాని, నందిని, శివాని తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 22న గ్రామగ్రామాన సంబురాలు చేసుకోవాలి

-ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం

చింతపల్లి, ప్రభాతవార్త ::



జనవరి 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామగ్రామాన అపూర్వ న సంబురాలు జరుపు కోవాలని కుర్మపల్లి ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం అన్నారు. చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన శిల్పిపిట్టంపల్లి రామలింగాచారి అయోధ్య రామాలయంలో శ్రీరాములవారికి సమర్పించే పాదరక్షలను తయారు చేశారు. పంచ లోహాలతో తయారు చేసే పాదాలను కుర్మపల్లి గ్రామవాసికి అవకాశం దక్కడంతో, శుక్రవారం ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం హైద్రాబాద్‌లోని రామలింగాచారి నివాసంకు వెళ్ళి పాదాలను దర్శించుకుని, ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఇంతటి మహాభాగ్యం మా గ్రామానికి కలిగించిన శ్రీరామ జన్మభూమి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జనవరి 22వ తారీఖున అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామగ్రామాన అపూర్వ ఘన సంబురాలు జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వారి వెంట కట్టమహేష్, మురళి, మహేష్, రాములు, ముకేష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## రాములోరి పాదుకలను చేసిన వ్యక్తికి సన్మానం

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన శిల్పిపిట్టంపల్లి రామలింగాచారి అయోధ్య రామాలయంలో శ్రీరాములవారికి సమర్పించే పాదరక్షలన పంచలోహాలతో తయారుచేసే అవకాశం దక్కడం ఆనందకరమైన విషయం అని కుర్మపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని రామలింగాచారి నివాసంకు వెళ్ళి పాదాలను దర్శించుకుని, ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఇంతటి మహాభాగ్యం మా గ్రామానికి కలిగించిన శ్రీరామ జన్మభూమి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జనవరి 22వ తారీఖున అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా గ్రామగ్రామాన అపూర్వ ఘన సంబురాలు జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వారి వెంట ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దావ శ్రీనివాస్, దుగ్గి అమర్‌నాథ్, వనం శేషు, బజారు మల్లికార్జున్, బోరిగాం విజేందర్, కొంక వెంకన్న, వెంకటరమణ, నరేష్, కట్ట జంగయ్య, శేఖర్, సెంట్రల్ సెన్సార్ బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మర్రిగూడ, జనవరి 5 ప్రభాతవార్త

పిఆర్‌టియు మర్రిగూడ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని యరుగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి గురువారావు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి బిట్టు శ్రీనులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. అంజయ్య, ప్రిన్సిపాల్ స్వరూపరాణి, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు పాల్వాయి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు, మండల బాధ్యులు సలీం, కళా శ్రీనివాస్, కృపాచారి, వహీద్, బాలాజి, ప్రవీణ్, విఠల్, అంజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థకు మూలం న్యాయవాదులే

## -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

*ఆలేరు, జనవరి 05, ప్రభాతవార్త :*

న్యాయవ్యవస్థలో ముఖ్యమైన పాత్ర వహించేది న్యాయవాదులే అని ఆలేరు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పటిష్టమైన న్యాయానికి న్యాయవాదులతో పాటుగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఆలేరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అభినందన సత్కార సభ ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల రవిందర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ అభినందన సభలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఎలాంటి వేతనం, జీతభత్యాలు లేకుండా ఇతరుల న్యాయం కొరకు వాదించే న్యాయ వాద వృత్తి పవిత్రమైనదని అన్నారు. న్యాయం కొరకు వచ్చే పేదల పట్ల సానుభూతి ప్రదర్శించే న్యాయవాదులను మనమందరం అభినందించాలని చెప్పారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో ఆలేరు, యాదగిరిగుట్ట న్యాయ స్థాన సముదాయ భవనాల నిర్మాణం కొరకు తనవంతు సహకారం తప్ప కుండా ఉంటుందని అన్నారు. అనంతరం పలువురు న్యాయవాదులు బీర్ల ఐలయ్యను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, ఏజీపీ గొట్టిపాముల బాబురావు, సీనియర్ మహిళా న్యాయవాది సంతోష, న్యాయవాదులు బీమగాని హరిబాబు గౌడ్, సాయికృష్ణ, బీమగాని శ్రీనివాస్ గౌడ్, దప్పు వీరస్వామి, మొగుళ్ల రాజిరెడ్డి, జూకంటి రవీందర్‌లతో పాటుగా టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చలో పార్లమెంటు ముట్టడి కరపత్రం ఆవిష్కరణ

*దేవరకొండ,5జనవరి,ప్రభాతవార్త:*

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో చలో పార్లమెంటు ముట్టడి కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ భారత దేశ విద్యారంగాన్ని కాపాడుదాం, దేశాన్ని కాపాడుదాం అనే లక్ష్యనయంతో ఈ నెల 12న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముట్టడి కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. నూతన విద్యావిధానం పేరుతో కాషాయకరణం కొరకు ప్రయత్నం చేస్తుందని, సిలబస్ మార్పులు చేసి ఆర్ఎస్ఎస్ భావా జాలంతో పాఠ్యాంశాలు నింపే ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశంలో విద్య,ఉపాధి రంగాలను రక్షించే పోరాటాలను బలోపేతం చేయడంలో విద్యార్థి సంఘాలన్ని ఒకే వేదికపైకి వచ్చి చేతులు కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, శృతి, శ్రీలత, నిర్మల, ప్రేమలత, శ్రావణి, అనిత, విజ్ఞత, భవిత, నవ్య, తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య శ్రీరాముని అక్షింతలు శోభాయాత్ర

*మునుగోడు జనవరి 5 ప్రభాతవార్త*

అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఏర్పాటుచేసిన శ్రీరామ అక్షింతల కలశం మండలపరిధిలోని కిష్టాపురం గ్రామంలో శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర కార్య క్రమం శుక్రవారం హిందు సంఘాలు నిర్వహించారు. అక్షింతలకలశం అయ్యప్ప గురుస్వాము లు ఎత్తుకొని వాడ వాడలా తిరుగుతూ ప్రతి ఇంటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ అక్షింతల కలశ o ఎత్తుకొని ఇంటి ముందుకు వచ్చిన అయ్యప్ప గురుస్వాములకు స్వాగతం పలుకుతూ సాంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో కాళ్లు కడిగి అక్షింతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు యాదగిరిరెడ్డి, మోసం వెంకటేష్, అయ్యప్పల బృందం, గ్రామసర్పంచ్ నందిపాటి రాధ, ఎంపిటిసి బీమనపల్లి సైదులు, ఉపసర్పంచ్ ఆకుల అనిల్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జాజుల అంజయ్యగౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, బిజెపి నాయకులు సురిగి నర్సింహగౌడ్, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోగుల సుధాకర్‌రెడ్డి, చెన్నగోని కాటంరాజు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నందిపాటి వెంకన్న పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

*కోదాడ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త*

నిషేధిత గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్పీ ప్రకాష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణానికి చెందిన చింతల అరవింద్, కంచర్ల ప్రదీప్, జగ్గయ్యపేట మండలం బుదవాడ గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌భీ అలియాస్ భూలక్ష్మిలు ఈ నెల 4న హుజూర్‌నగర్ రోడ్డులో గల పశువుల సంత ముందు గంజాయిని విక్ర యిస్తున్నట్లు సమాచారం అందడంతో పట్టణ ఎస్ఐ రామాంజనేయులు తన సిబ్బందితో దాడి చేసి గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నా రన్నారు. అరవింద్, ప్రదీప్‌లు మంచి స్నేహితులని చెడు వ్యసనాలకు అలవాటు పడి సిగరెట్ల నందు గంజాయి నింపుకుని తాగడానికి అలవాటుపడ్డారన్నారు. భూలక్ష్మి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి కోదాడకు వచ్చి అప్పుడప్పుడు గంజాయిని ప్యాకెట్లుగా చేసి వీరికి ఎక్కువ ధరకు అమ్ముతుండగా వీరు గంజాయి ప్యాకెట్లను కొనుగోలు చేసి సేవిస్తున్నారన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ సిఐ రాము, ఎస్ఐ రామాంజనేయులు, సిబ్బంది హుస్సేన్‌గౌడ్, మట్టపల్లి సైదులు, సుధలను ఆయన అభినందించారు. నిందితులను కోర్టుకు రిమాండ్ చేసినట్లు డిఎస్పీ ప్రకాష్ తెలిపారు.



# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నియామకం

*నడిగూడెం, జనవరి 5 ప్రభాతవార్త*

నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ - 1 ప్రోగ్రాం ఆఫీసర్‌గా లెక్చరర్ చారుగండ్ల కృష్ణను నియమిస్తూ మహాత్మ గాంధీ యూనివర్సిటీ జిల్లా కోఆర్డినేటర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కృష్ణ తెలి పారు. ఆయన నియామకం పట్ల ప్రిన్సిపాల్ సోమయ్య, లెక్చరర్లు పిచ్చిరెడ్డి, శ్రీధర్ తదితరులు అభినందనలు తెలిపారు.

# చిన్ని మృతి బాధాకరం

## ...మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,5జనవరి,ప్రభాతవార్త:*



మండలంలోని పొత్తవత్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పొత్లవత్ ధనసింగ్ తల్లి చిన్ని మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పొత్లవత్ గ్రామంలో చిన్ని మృత దేహానికి రవీంద్రకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటిసి సలహ దారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ పొత్లవత్ పద్మ దస్రునాయక్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరామ్ , తదితరులు ఉన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*ఆలేరు, జనవరి 05, ప్రభాతవార్త :*



ఆలేరు మండల ఒడ్డు కళాకారుల సంఘం శ్రీ మల్లికార్జున స్వామి ఒగ్గు కళాకారుల సంఘం 2024 నూతన క్యాలెండర్‌ను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆలేరు మండల అధ్యక్షుడు మల్లెల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్టలోని తన నివాసంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం నుండి ఒగ్గు కళాకారులైన అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఒగ్గు కళాకారుల సంఘం సభ్యులు ప్రభుత్వ విప్‌కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, మల్లెల ఇస్తారి, బండి ఎర్రప్ప, ఒగ్గు మల్లేష్, బండి శ్రీను, మల్లెల రాజశేఖర్, జూకంటి స్వామి, జూకంటి మధు, సాయికుమార్, జూకంటి మల్లేష్, ఒగ్గు మహేష్, ఇక్కిరి బాబు, ఒగ్గు చింటు, జూకంటి మల్లేష్, సాయికుమార్, కర్రే మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# 7న చతుర్దశ ఏకాదశి మహాయజ్ఞం

## అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమం

*కట్టంగూర్, జనవరి 5,ప్రభాతవార్త*

లోక కళ్యాణం కోసం స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో చేపట్టిన వార్షిక శ్రీలక్ష్మీనారాయణ స్వామి వారి ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు చతుర్దశ (14వ) లక్ష్మీనారాయణ స్వామి ఏకాదశ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ తెలిపారు. యజ్ఞం అనంతరం అయోధ్యలో ఈనెల 22వ తేదీ శ్రీరామ మందిరం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని పురస్కరించుకొని అయోధ్య నుంచి పంపిన శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. హోమ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముల వారి అయోధ్య అక్షింతలను స్వీకరించి నారాయణుని కృపకు పాత్రులు కావాలని కోరారు. హోమం మీద కూర్చునేందుకు ఆసక్తి గల భక్తులు తన సంప్రదించాలని కోరారు.

## పాదయాత్ర బృందానికి ఘనస్వాగతం

కట్టంగూర్, జనవరి 5,(ప్రభాతవార్త)

నల్గొండ,మునుగోడు,నకిరేకల్ ఎమ్మెల్యేలుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హైదరాబాద్ నుండి నార్కెట్పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగాశ్వరా స్వామి దేవాలయంవరకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కట్టంగూర్ మండలానికి చేరుకోగా ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పిటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్‌లతో పాటు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. సాగర్ సీనియర్ నాయకులు, యువకులు,తదితరులు వారికి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణగౌడ్, గోశిక అంజన్‌కుమార్, పిన్నపురెడ్డి మధురెడ్డి, మద్దెల గణేష్, కొంపెల్లి శ్రీకాంత్, ఐతగోని సైదులు,కత్తుల శంకర్ తదితరులు ఉన్నారు.

## సిపిఐ బలోపేతానికి కృషి చేయాలి

డిండి, జనవరి 5,(ప్రభాతవార్త)

నూతన సంవత్సరంలో మొదటగా తవక్లాపూర్‌లో సిపిఐ గ్రామ శాఖ సమావేశానికి సిపిఐ నల్గొండ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకట రమణ, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ కమ్యూనిస్టు పార్టీ అలెవెన్స్ లో భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించుకోవడం జరిగిందని,పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడాలని మీకు అండగా మండల పార్టీ జిల్లా పార్టీ అండగా ఉంటుందని. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లో రెండు పథకాలను ఇప్పటికే అమలు చేసిందని అదేవిధంగా ఇచ్చిన మొత్తం హామీలను అమలు చేస్తుందన్నారు. చేయని యెడల ప్రజా సమస్యల పైన ప్రజల పక్షాన నిలబడతామని, పేదలు ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని గ్రామ శాఖను బలోపేతం చేసే దిశగా మీరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్‌రెడ్డి,



మండల కార్యవర్గ సభ్యులు గోరటి వెంకటయ్య, గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, సహాయ కార్యదర్శి బయ్య శ్రీను,ఎనమల్ల నవీన్,నూనె వెంకటేశ్వర్లు, గోరటి అల్లయ్య, మాచర్ల రాములు,నూనె మల్లేష్, అనిత, రాములమ్మ, వెంకటమ్మ, రాజ్యమని, సాయిలమ్మ, లక్ష్మమ్మ,జయమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగ్యారంటీలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

డిండి, జనవరి 5,(ప్రభాతవార్త)



ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ నేడు గుండ్లపల్లి మండలంలోని శేషాయికుంట,తవకలాపూర్ గ్రామపంచాయతీలో అభయ హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం ముఖ్యఅతిథిగా హాజరైన డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లవెల్లి కురుమారెడ్డి,తవకలాపూర్ గ్రామ సర్పంచ్ వనికేశ్వరం అలివేలు వెంకటయ్య, తాసిల్దార్ తిరుపతయ్య, ఆర్ఐ శ్యానాయక్, ఎంపిడిఒ డానియేలు,పంచాయతీ కార్యదర్శి విజయ్ ఫీల్డ్ అసిస్టెంట్ సీతారాంరెడ్డి,విఓఏ వనికేశ్వరం దేవస్వామి, ఉపసర్పంచ్ జాజాల అనిత రేణయ్య, వార్డ్ నెంబర్ వంకేశ్వరం జ్యోతి, రాజేష్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం కాలమానిని ఆవిష్కరించిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర

చిట్యాల రూరల్, జనవరి 05, (ప్రభాతవార్త):

మున్నూరుకాపు సంఘం నల్లగొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర కాలమానిని రాజ్యసభ సభ్యులు, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆసంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



సంఘం నాయకులు ఎంపి రవిచంద్రను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు వాసుదేవుల వెంకటనర్సయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు జువ్వాది ఇందిరయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగులవంచ శ్యాం సుందర్, ప్రధాన కార్యదర్శి చింతల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మారబోయిన చంద్రయ్య, సంయుక్త కార్యదర్శి వీరమల్ల భాస్కర్, సంఘం నాయకులు కుంభం నర్సింహ, పుంజారి త్రినాథ్, తోట శేఖర్, సూర్య విష్ణుకిరణ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

కట్టంగూర్, జనవరి 5,(ప్రభాతవార్త)

టియస్ యూటిఎఫ్ కట్టంగూరు మండల శాఖ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాన్ని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఐటి పాములలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి యం.నాగయ్య విచ్చేసి మాట్లాడుతూ భారతీయ సమాజంలో వేల ఏళ్ళుగా పాతుకుపోయిన కులవివక్ష, అంటరాని తనం, బాల్యవివాహాలు, మూఢ నమ్మకాలు వంటి అసమంజస, అమాన వీయ పద్ధతులను రూపుమాపేది కేవలం విద్య మాత్రమే అని భావించిన సావిత్రిబాయి గారు తన భర్త మద్దతుతో ఆడపిల్లల చదువుకోసం ప్రత్యేక పాఠశాలలు స్థాపించి చదువు నేర్పించిన ధీర వనిత.ఈ సమయంలో తనకు ఎదురైన ఎన్నో ఆటుపోట్లను,అవమానాలను భరించి,చివరికి తను ధరించిన దుస్తులు కూడా మార్చుకొని వచ్చి బడుగు,బలహీన వర్గాలకు అక్షర జ్ఞానం కలిగించిన మాతృమూర్తి అని కొనియాడారు. తదనంతరం పాఠశాలలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం మరియు పాఠశాల మహిళా ఉపాధ్యాయులందరికీ ఘనంగా సన్మానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అయిటిపాముల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కక్కిరేణి బద్రీనారాయణ,టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర మాజీ బాధ్యులు నర్రా సరళ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు హనుమకుమారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.రాజశేఖర్ రెడ్డి, దేశపాక కృష్ణ ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు మధుకర్‌రెడ్డి, రాజారెడ్డి కృష్ణమాచారి పాల్గొన్నారు.

## డిఆర్‌డిఓ కాళిందిన సందర్శన

కట్టంగూర్,జనవరి 5,(ప్రభాతవార్త)

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి (డిఆర్‌డిఓ) కాళిందిని శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలోని బొల్లేపల్లి, మల్లారం, కట్టంగూర్ తదితర నర్సరీల పనితీరును పరిశీలించి తగిన సలహాలు,సూచనలను అందజేశారు. ఆమె వెంట ఎంపిడిఓ పోరెడ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఏపిఓ కడియం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మల్యాల, (ప్రభాత వార్త):

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని కళాశాలకు చెందిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ స్వచ్ఛంధంగా తమ సొంత ఖర్చులతో ప్రారంభించారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ తో పాటు అధ్యాపక బృందం స్వచ్ఛంధంగా మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివరామకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకి వారు ఏకాగ్రతతో విద్యనభ్యసించేందుకు ఆసక్తి గల దాతలు మధ్యాహ్న భోజన పథకం తమ సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు దమ్మయ్యగారి శ్రీకాంత్, కాశవేణి శ్రీనివాస్, అత్తినేని శ్రీనివాస్, నవాబు సంధ్య, రచన, పూర్ణిమ, శ్రీధర్, నరేష్, శ్రీనివాస్, నాన్ టీచింగ్ సిబ్బంది, కొమురయ్య, నాయక్ అలీ పాల్గొన్నారు.

## గాడిపెల్లి భవిత మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

ఆలేరు, జనవరి 05, (ప్రభాతవార్త) :



గాడిపెల్లి భవిత మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో కేసిఆర్ కాలనీకు చెందిన గాడిపెల్లి భవిత అనారోగ్యంతో మృతిచెందడంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, జిల్లా ఆర్టీఏ నెంబర్ పంతం కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, వార్డు అధ్యక్షుడు సిస సత్తయ్య, గట్టు రాజు, పట్టణ కార్యదర్శి దయ్యాల సంపత్, మాజీ వార్డు అధ్యక్షుడు జింకల రామకృష్ణ, ఎండీ ఫయాజ్, చిట్టిమల్ల వెంకటేష్, దుడుక గణేష్, గట్టు శ్రీను, బీసీ సెల్ అధ్యక్షుడు సిద్ధిరాజు, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## ముమ్మరంగా ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ

-ఏడవ రోజు 2477 ధరఖాస్తులు

-ఎమ్మార్వో శంషుద్దీన్

చింతపల్లి, (ప్రభాతవార్త) ::

చింతపల్లి మండలం వ్యాప్తంగా ప్రజాపాలన అభయహస్తం ధరఖాస్తుల స్వీకరణ ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం రాయినిగూడెం, యం.మల్లేపల్లి, సాయిరెడ్డిగూడెం, నెల్వలపల్లి, రోటీగడ్డతాండ, వింజమూర్ గ్రామాలలో అధికారులు ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. గ్రామాల వారీగా రాయినిగూడెం 183, యం.మల్లేపల్లి 335, సాయిరెడ్డిగూడెం 274, నెల్వలపల్లి 433, రోటిగడ్డతాండ 149, వింజమూర్ 1103, మొత్తం 2477 ధరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించినట్లు ఎమ్మార్వో శంషుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, పలు శాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# ఖాతాదారుల సంతృప్తితోనే బ్యాంకు పురోగాభివృద్ధి



**కోదాడ రూరల్, జనవరి 5 ప్రభాతవార్త**

ఖాతాదారులు సంతృప్తి చెందినప్పుడే బ్యాంకు పురోగతి సాధిస్తుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అనంతగిరి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకును మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో ఒక్క శాఖతో మొదలుపెట్టి అంచెలంచెలుగా కృషి, పట్టుదలతో ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించి ఉమ్మడి నాలుగు జిల్లాల్లో 17 బ్రాంచిలను విస్తరించడం వెనుక వారి కృషి, పట్టుదల, శ్రమ ఎంతో ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నందుకు బ్యాంకు యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు అభినందించారు. అనంతరం చైర్మన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ బ్యాంకు రూ. 930 కోట్ల లాభాలతో నడుస్తుందని గృహ, వ్యాపార, విద్య, చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు రుణాలు తక్కువ వడ్డీకి అందిస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి నామా శ్రీధర్, కౌన్సిలర్లు లంకెల రమాదేవి నిరంజన్‌రెడ్డి, కసినిడి జయప్రకాష్, మాజీ సర్పంచ్ పార సీతయ్య, గాధంశెట్టి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్‌లు ఉదయప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వరరావు, సీఈవో దాసరి వేణుగోపాల్, బ్రాంచ్ మేనేజర్ వీరవల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా : కూసుకుంట్ల

**మర్రిగూడ, జనవరి 5 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మర్రిగూడ, నాంపల్లి మండలాలకు చెందిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం తాను ఎమ్మెల్యేగా లేనప్పటికీ కూడా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచిన తరువాత సుమారు రూ. 100 కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని అవన్నీ పూర్తి చేయాలని కోరారు. పార్టీలకతీతంగా బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని ఇళ్లు లేదని పునరుద్ఘాటించారు. కెసిఆర్ ప్రభుత్వం దిగిపోతుందని కలలో కూడా ఎవరూ ఊహించలేదని, కార్యకర్త_లు ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రుణమాఫీ చేస్తామన్న నాయకులు కనీసం రైతుబంధు సాయం కూడా అందించలేకపోతున్నారని విమర్శించారు. దళితబంధు, బిసి, మైనార్టీ బంధు పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. నెల రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని, ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. బెల్టుషాపులు మూయిస్తే గ్రామాలకు రూ. 5 లక్షలు నజరానా ఇస్తానంటూ తన వ్యక్తిగత పాలసీని మునుగోడు ప్రజలపై రుద్దొద్దని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు మద్యం, బిర్యానీలను అలవాటు చేసి ఇప్పుడు నిసిగ్గుగా మాట్లాడుతుండడం ఆశ్చర్యమేస్తుందన్నారు. ఎంపి ఎన్నికల్లో పోటీ చేసినప్పటి నుండే యువతను మద్యానికి అలవాటు చేశాడని దుయ్యబట్టారు.

బిఆర్ఎస్ కార్యకర్తలు నిర్వహిస్తున్న బెల్టుషాపులపైనే దాడులు చేస్తూ వేధిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. రాష్ట్రమంతా బెల్టుషాపులు మూసివేస్తే మేము కూడా సహకరిస్తామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్వాయి స్రవంతిరెడ్డి, రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, ఎంపిపిలు మెండు మోహన్‌రెడ్డి, ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపిపి అనంతరాజుగౌడ్, సహకార చైర్మన్ బాలం నర్సింహ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ యాదవ్, గుమ్మడపు నర్సింహారావు, నాయకులు కాకులవరం లక్ష్మారెడ్డి, ఐతగోని వెంకటయ్యగౌడ్, నక్క రవీందర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటర్ల కేబుల్ దొంగలు ముఠా అరెస్టు

### అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు - 5గురు దొంగలు అరెస్టు...పరారీలో ముగ్గురు

### రెండు బైకులు,ఒక ఆటో,6.75లక్షల నగదు స్వాధీనం



**గరిడేపల్లి,జనవరి 5 ప్రభాతవార్త**

సాగర్ ఎడుమ కాల్వ పరిధిలో తూములవద్ద బేరింగలు,వ్యవసాయ విద్యుత్ మోటార్ల దొంగిలిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్‌పి నాగేశ్వరరావు తెలిపారు.గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఇటివల సాగర్ ఎడుమ కాల్వ పరిధిలోని అనేక గ్రామాల్లో రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లలలోని కాపర్‌వైరు దొంగతనాలు పెరిగాయిని,దీంతో పాటు కాల్వలకు ఉండే తూములకు బిగిచే పెద్ద బేరింగులను కూడా దొంగిలించి అమ్ముకుంటున్న ముఠాను రైతులు అందించిన సమాచారంతో పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఈముఠాలో 8మంది సభ్యులు ఉన్నారని వీరంతా ఇదే పనిగా ఎంచుకుని దొంగతనాలకు పా ల్పడుతున్నట్లు తెలిపారు. సాగర్ ఎడుమ కాల్వ పరిధిలో మిర్యాలగూడ, మునగాల, ఖమ్మం, గరిడేపల్లి, ముదిగొండ ప్రాంతాలలో ఈముఠా సంచరిస్తు గత కొద్ది సంవత్సరాలుగా దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

ఇటివల 23 ప్రాంతాలలో తూములకు సంబంధించిన బేరింగులు, వ్యవసాయ మోటర్లలోని రాగితీగను దొంగిలించినట్లు తెలిపారు. వీరు దొంగతనం చేసిన మోటర్లలోని రాగితీగను,బేరింగులను వేములపల్లి,కేశరాజుపల్లి గ్రామాల్లోని వ్యక్తులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు వివరించారు. దీంతో రైతులు వే లాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. ఈదొంగతనాల్లో మొత్తం 8మంది పాల్గొనగా అయిదుగురు వ్యక్తులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన ముగ్గురు పరారీలో ఉన్నారని తెలిపారు.

వీరితోపాటు వీరి వద్దనుంచి కాపర్ వైరును, బేరింగులను కొనుగోలు చేసిన ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 6లక్షల 75వేలు నగదు, రెండు బైకులు,5కేజిల రాగితీగ, ఒక ఆటోను సా ్వధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వారిలో సాగర్ సమీపంలోని తిరుమలగిరి మండలం నేతాపురం గ్రామానికి చెందిన పసుపులేటి రాంబాబు, బుర్రి బంగారు, తన్నీరు నర్సింహ, తన్నీరు అంజి,పొదిల నవీన్,నిడమనూరు మండలంలోని కుంటిగొర్లగూడెం గ్రామానికి చెందిన సంద్రాల అశోక్,సంద్రాల సైదులు ఉన్నారని తెలిపారు. వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు.సమావేశంలో కోదాడు డిఎస్‌పి అశోక్, హుజుర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డితో పాటుహెడ్‌కానిస్టేబుల్ రాములు,లక్ష్మి నర్సయ్య,కానిస్టేబుల్ బొడ్డుపల్లి సైదులు,శ్రీకాంత్,నాగరాజు,శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి అభయహస్తం ఫలాలు : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి




**హాలియా, ప్రభాతవార్త. జనవరి 5:**

అర్హులైన ప్రతి పేదవాడికి అభయహస్తం ఫలాలు అందనున్నాయని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పులిమామిడి గ్రామంలో ప్రజాపాలన ధరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు మాయమాటలతో కాలం గడిపారని ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ అరు గ్యారెంటీ స్కీంలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. గత బీఅర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని గొప్పలకు పోయి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందని మండిపడ్డారు. దళిత బంధు, బీసీ బంధు పథకాల పేరుతో బీఅర్ఎస్ నాయకులు కమీషన్లకు తెరలేపారని ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అభయహస్తం పథకంలో పార్టీకతీతంగా ప్రతి నిరుపేద వాడికి సంక్షేమ పళాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, మండల పంచాయతీ అధికారి బత్తుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతలచంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, రాజేందర్‌రెడ్డి, అంజద్‌ఖాన్, ఏఈ నరేష్, అయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అర్‌డీవో తనిఖీ:** అనుముల మండలం అన్నారం గ్రామంలో ప్రజాపాలన స్వీకరిస్తున్న కేంద్రాన్ని మిర్యాలగూడ అర్‌డీవో చెన్నయ్య శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికి ధరఖాస్తుల స్వీకరణ అనంతరం ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను అందిస్తుందన్నారు. వారి వంట తహసీల్దార్ జయశ్రీ, అర్.ఐ. శంకర్, సర్పంచ్ కట్టా సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# వార్డులలో దరఖాస్తుల స్వీకరణ

**నకిరేకల్, జనవరి 5,ప్రభాతవార్త**

ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీ పథకాలకు వార్డు సభలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఆరు వార్డులలో ప్రజా సభ నిర్వహించడం జరుగుతుంది. ఈసందర్భంగా శుక్రవారం జనవరి 5, 2024 రోజున వార్డ్ నెం. 37 వార్డ్ నెం.38 వార్డ్ నెం.39, వార్డ్ నెం.40, వార్డ్ నెం. 41 వార్డ్ నెం. 42 వార్డులలో వార్డు సభ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు వార్డ్ నెం.37 అరబిందో పబ్లిక్ స్కూల్, రవీంద్రనగర్ దగ్గర నిర్వహించిన ప్రజాసభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా వార్డ్ నెం.38, అంగన్‌వాడి సెంటర్, శివరాంనగర్, వార్డ్ నెం.39, యాదవ సంఘం, గాంధీనగర్, వార్డ్ నెం.40, ఆర్యసమాజ్ మందిర్, సావర్కర్‌నగర్, వార్డ్ నెం. 41 పద్మావతి కాలనీ పార్క్ వార్డ్ నెం.42 కాలనీలలో వార్డు సభ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డ్ ఆఫీసర్లు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల గూర్చి ప్రభుత్వం వద్ద నుంచి ఎటువంటి ఫార్మేట్ రాలేదని, వాట్స్‌అప్‌లలో వచ్చే ఫార్మేట్‌ను ప్రజలు ఎవరు నమ్మొద్దని స్పష్టం చేశారు. 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## రాజాపేటలో అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసిన ఎస్ఐ సుధాకర్ రెడ్డి, బృందం



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం పొట్టిమర్రి వద్ద వైన్స్‌లో చోరీ చేసిన ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను 24 గంటల్లో రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి పోలీసు బృందం పట్టుకున్నారు. గురువారం యాదగిరిగుట్ట ఏసిపి శివరాం రెడ్డి, యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డిలు, రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డితో కలిసి విలేకరులకు వివరాలు చెప్పారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో రాజాపేట సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి టీమ్ వారు రాజాపేట సమీపంలోని పాముకుంట చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పైన యాదగిరి గుట్ట నుండి అనుమానాస్పదంగా వస్తుండగా వారిని ఆపి చెక్ చేయగా వారి వద్ద రూ.4,45,000 నగదు, 10 మద్యం సీసాలు ఉన్నాయి. వారి వద్ద ఉన్న బైక్‌కి సంబంధించిన ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు లేకపోవడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా సదరు ఇద్దరు దొంగలు 3వ తేదీ రోజున వైన్ షాప్‌లో షట్టర్ పగలగొట్టి దొంగతనానికి పాల్పడినట్లుగా ఒప్పుకున్నారు. దీనితో పాటుగా సిరిసిల్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనం, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వైన్ షాప్‌లో దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. వీటితో పాటు గతంలో కరీంనగర్, మెదక్, హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనంకి పాల్పడి జైల్‌కి వెళ్లినట్లుగా ఒప్పుకున్నారు. ఇటీవల జైల్ నుండి విడుదల అయ్యి మళ్ళీ దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా ఒప్పుకున్నారు. పంచనామా నిర్వహించి నగదు, మద్యం సీసాలు, బైక్‌ను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్‌కి జెఎఫ్‌సిఎం కోర్టు ఆలేరుకి పంపినట్లు చెప్పారు. 24 గంటల్లో చోరీ కేసును ఛేధించి అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకున్నందుకు ఎస్ఐ పోలీసు సిబ్బందిని వారు అభినందించారు.

## విద్యుదాఘాతంతో పూరిగుడిసె దగ్ధం

**రూ. 5.23లక్షల నగదు, నాలుగున్నర తులాల బంగారం, 70 తులాల వెండి, భూమి పత్రాలు, పాస్‌బుక్కులు దగ్ధం**



**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:**



విద్యుదాఘాతంతో ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన ఘటన చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో నగదు, బంగారం, వెండి ఆభరణాలు, భూమి పత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోయగుబ్బ గ్రామానికి చెందిన బొల్లం లింగయ్య ఇటీవల నూతనంగా ఇంటి నిర్మాణం పనులు చేపట్టారు. దీంతో తన కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి నిర్మాణం పక్కనే తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న పూరిగుడిసెలో నివసిస్తున్నారు. శుక్రవారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలో నాట్లు వేసేందుకు అందరూ కలిసి వెళ్ళారు. కాగా ప్రమాదవశాత్తు ఇంట్లో విద్యుదాఘాతం జరిగి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. గమనించిన చుట్టుప్రక్కన వారు వెంటనే వచ్చి మంటలు అర్పే ప్రయత్నం చేసినా కూడా గుడిసె కావడంతో పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ఘటనలో బాధితుడు ఇల్లు కట్టుకునేందుకు పూరిగుడిసెలో దాచుకున్న రూ. 5.23లక్షల నగదు, నాలుగున్నర తులాల బంగారం, 70తులాల వెండి భూమికి సంబంధించిన పత్రాలు, పాసుపుస్తకాలతో పాటు కట్టుబట్టలు, గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమైన బూడిదయ్యాయి. దీంతో నిరాశ్రయులైన బాధిత కుటుంబం కన్నీరుమున్నీరయ్యారు. ఇల్లు దగ్ధమైన ఘటనలో బాధితుడు లింగయ్య చిట్యాల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, ఎస్ఐ రవి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకోవాలని ఆ గ్రామస్తులు అధికారులను, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## విద్యతోపాటు సామాజిక సేవే చేసేందుకు మంచి అవకాశం



**నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త**

విద్యతోపాటు సామాజిక సేవ చేసేందుకు చక్కటి వేదిక ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరం చక్కని వేదికవుతుందని ఎంజియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి అన్నారు.జనవరి 14 నుండి 20 వరకు భారత ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎంఎల్ఆర్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ హైద్రాబాదులో నిర్వహించే కార్యక్రమానికి శుక్రవారం ఎంజియు లో నిర్వహించిన జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి అర్హులైన వాలంటీర్లను ఎంపిక చేశారు.ఎంపికలను విద్యార్థుల ప్రతిభ ఆధారంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు.భాషా పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు.ఈ.వెంకటేశ్, బి.మహేశ్, ఏ.స్వప్న, వి.నిత్యలను ఎంపిక చేశారు.ఎంపికైన వారిని యునివర్సిటీ ఉపకులపతి ప్రొ.సిహెచ్ గోపాల్ రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో పిఓలు కవిత, అపర్ణ, భావన, కృష్ణ, ఎన్ఎస్ఎస్ కార్యాలయం సిబ్బంది హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మనబోలు మండల ఏర్పాటుకు కృషి చేస్తా



**నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త**

అమ్మనబోలు మరియు పరిసర గ్రామాలతో కూడిన మండ లేర్పాటుకు గత చాలా రోజులుగా పోరాటం చేస్తున్న వారికోరిక మేరకు మండల ఏర్పాటు ప్రక్రియను త్వరలోనే పూర్తి చేసేందుకు పూర్తి కృషి చేస్తానని అదే విధంగా అమ్మనబోలు అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం అమ్మనబోలు గ్రామ పంచాయితీలో ప్రజా పాలన ఆరుగ్యారంటీల అభయహస్తం దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు త్వరలోనే లబ్ది చేకూరేలా చూస్తుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో తహశిల్దార్ పద్మ, ఏఈ(పిఆర్), ఆర్ఐ తరుణ్, ఎంపిటిసి మరియు సంబంధిత మండల అధికారులు, అన్ని శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పాదయాత్రతో మొక్కు తీర్చుకున్న విద్యార్థి సంఘం నాయకులు

**నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి సోదరులు, వేముల వీరేశంల గెలుపుతో హైద్రాబాదు నుండి చెర్వుగట్టు వరకు పాదయాత్ర చేసి తన మొక్కులు తీర్చుకున్నారు ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు.శుక్రవారం నార్కట్‌పల్లికి చేరుకున్న పాదయాత్ర సభ్యులకు నార్కట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి రాత్రికి అక్కడే బస చేశారు.శనివారం ఉదయం నార్కట్‌పల్లి నుండి చెర్వుగట్టు వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె.సమ్మద్ తదితరులతో కలిసి చెర్వుగట్టు వరకు పాదయాత్రగా వెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# వీడిన మిస్టరీ ..!

**కీచకుడికి జీవితఖైదు**

**55 ఏండ్ల వృద్ధురాలిని అత్యాచారం చేసి, హత్యచేసిన 34 ఏండ్ల వ్యక్తి**

**చాకచక్యంగా నేరస్తుడిని పట్టుకున్న పోలీసులు**

**గురువారం తీర్పు వెల్లడించిన భువనగిరి జిల్లా కోర్టు**

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

గత సంవత్సరం జూన్ 14వ తేదీన భూధాన్‌పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామం నందు వైన్‌షాపు ఎదురుగా గల బిల్డింగ్ సెల్లార్‌లో అనుమానాస్పదంగా మృతిచెంది ఉన్న మతిస్థిమితం లేని మృతురాలు ఘటనపై స్థానిక పోలీసులు జూన్ 14,2023వ తేదీన 121/2023,యూ/ఎస్ : 376,302 ఐపీసీ నమోదు పరిచి, శాస్త్ర సాంకేతిక ఆధారాలతో పరిశోధన ప్రారంభించి అనుమానితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. అనుమానితుడు అట్టి మృతురాలిని అత్యాచారం చేసి బండ రాయికి తలను మోది అత్యచేసినట్లు ఒప్పుకోగా అట్టి నేరస్తుడిని భువనగిరి డీసీపీ రాజేష్‌చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్యల ఆధ్వర్యంలో పరిశోధన అధికారి ఎం.మహేష్, చౌటుప్పల్ రూరల్ సీఐ ఎం.విక్రయం వారి సిబ్బంది సహకారంతో నేరస్తుడిని అరెస్టు చేసి కేసును ఛేధించి రిమాండ్‌కు తరలించారు. మృతురాలు చిన్న రవిరాల గ్రామానికి చెందిన సోమని యాదమ్మ (55)గా గుర్తించారు. అదేవిధంగా నేరస్తుడు బీహార్ రాష్ట్రం, ముజఫర్‌పూర్ జిల్లా ఉర్వాని పీఎస్ పరిధిలోని ధోధిరథన్ గ్రామానికి చెందిన 34 సంవత్సరాలు కల మహమ్మద్ అన్వర్‌గా విచారణలో తేలిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసును శాస్త్ర సాంకేతిక ఆధారాలు, సరైన సాక్ష్యాధారాలను జోడించి తొందరగా కేసు పరిశోధన ముగించి తుది నివేదికను సెప్టెంబర్ 09,2023న కోర్టుకు సమర్పించగా, తదుపరి అధికారుల చొరవతో ఈ కేసును ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ ఫాస్ట్ ట్రాక్ భువనగిరి కోర్టులో ట్రయల్ జరిపించగా, అడిషనల్ పీపీ దామోదర్‌రెడ్డి పోలీసు వారి తరుపున వాధించారు. వాదాపవాదాలు విన్న కోర్టు నేరస్తుడికి ఈ నెల 5వ తేదీ అనగా గురువారం జీవిత ఖైదు, కఠిన కారాగార శిక్ష, రూ.2వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## గురుకుల పాఠశాలలు... ప్రవేశాలకు ఆహ్వానం

**నేడు దరఖాస్తుకు చివరి గడువు**

**చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:**

గురుకులం విద్యార్థులకు అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్న విద్యాలయం అన్ని సౌకర్యాలు కల్పించడంతో వీటిల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల 2024 25 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశం పొందేందుకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసి దరఖాస్తులు స్వీకరిస్తోంది. నేడు (జనవరి 6 వరకు) అంతర్జాలం ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎస్సీ, ఎస్టీ బిసి జనరల్ గురుకులాలను ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. వీటన్నింటిని ఐదో తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి పరీక్ష నిర్వహిస్తున్నారు. ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులకు ఎంపిక చేయనున్నారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష జరుగనుంది.

**ప్రవేశ పరీక్షకు అర్హతలు...**

ప్రస్తుత విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసేందుకు అర్హులు. 2024 సెప్టెంబర్ 1 నాటికి 9 నుంచి 11 ఏళ్ళ మద్యవయస్సు కలిగి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండేళ్ళ గరిష్ట సడలింపు ఇచ్చారు. గ్రామీణ విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆఆయం రూ. 1.50లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2లక్షల వరకు ఆదాయం కలిగి ఉండాలి. అంతకు మించి ఉండరాదు.

**దరఖాస్తు చేసుకోండి ఇలా...**

నిర్దేశించిన అర్హతలు ఉన్న వారు నేడు (జనవరి 6వ తేదీలోపు) అంతర్జాలం ద్వారా దరఖాస్తు చేయాలి. మీసేవా కేంద్రాల్లోనూ సంప్రదించవచ్చు. విద్యార్థి బోనఫైడ్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో జతపర్చాల్సి ఉంటుంది. వీటితో పాటు అంతర్జాలంలో రూ. 100 రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

# సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్



వాటర్ట్యాంక్(మిర్యాలగూడరూరల్), జనవరి 5 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రజాపాలన అభయహస్తం అరు గ్యారంటిల కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలం వాటర్ట్యాంక్తండాలో తహశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ ధారావత్ రామచంద్రునాయక్తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మరో నెల రోజుల్లోనే కొత్త రేషన్కార్డులు అందజేస్తుందన్నారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ జూలకంటి వెంకట్రెడ్డి, పిఅర్ఎ ఈఇ అదినారాయణ, పంచాయతీకార్యదర్శి రామయ్య, ఉపసర్పంచ్ బుజ్జి, మౌలాల్, రఘు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అయుర్వేద మొక్కల సాగును ప్రోత్సాహిద్దాం: పండిట్ శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త

అత్యంత ఔషద గుణాలు గల అయుర్వేద వైద్యానికి ఉపయోగపడే అయుర్వేద మొక్కల సాగును ప్రోత్సాహిద్దామని బోధిధర్మ అయుర్వేద వైద్యులు పండిట్ శ్రీని వాస్ కోరారు. స్థానిక బోధిధర్మ అయుర్వేద వైద్యశాలలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ చరకశాస్త్రం ప్రకారం గుండె జబ్బులను నారింజ అకులు, మిరియాలతో చేసిన మిశ్రమంతో నయం చేయవచ్చున్నారు. అయుర్వేదంలో అనేక మొక్కలకు దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించే ఔషద గుణాలు ఉన్నాయన్నారు. నీటి సౌకర్యం కలిగి మూడు ఎకరాల విస్తీర్ణం గల 30కిలోమీటర్ల లోపు ముందుకొచ్చి సహకరిస్తే శాతవరి, అశ్వగంధ, పసకమ్మ, నారింజలోని వంట ఔషద మొక్కలను సాగు చేయవచ్చు అన్నారు. పంటల సాగు కొరకు 100 ఎకరాల భూమి అవసరమున్నందున సాయికులైన రైతులు సెల్: 9505596430ను సంప్రదించాలన్నారు.



# కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమం

త్రిపురారం,5జనవరి,ప్రభాతవార్త:



అధికార యంత్రాంగమే స్వయంగా ప్రజలవద్దకు వచ్చి వారి సమస్యలను అధికారుల బృందం ధరఖాస్తుల ద్వారా స్వీకరించేందుకు గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం హామీల మేరకు గత నెల 28నుండి ఈ నెల 6 వరకు గ్రామ సభల ద్వారా ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా స్వీకరిస్తున్న అభయ హస్తం ధరఖాస్తుల పరంపర కొనసాగాగుతోంది. అందులో భాగంగానే శువ్రారం మండలంలోని కొణతాలపల్లి, బొర్రాయిపాలెం,రాగడప,మాటూర్ గ్రామాలోల నిర్వహించిన అభయ హస్తం గ్రామ సభలలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్పీటిసి ధనావత్ భారతిలు స్థానిక సర్పంచ్లతో కలిసి టీం లీడర్ల ఆధ్వర్యంలో లబ్దిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడినడ, ధనావత్ భాస్కర్ నాయక్, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్రెడ్డి,బిట్టు రవికుమార్, తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో ఆర్.అలివేలు మంగమ్మ, ఎంపివో ధూపాటి భిక్షంరాజు, ఎంపిడివో కార్యాలయ పర్యవేక్షకులు వి.సత్యప్రభ, ఏఈలు గార్లపాటి వెంకట్రెడ్డి, ఎన్.రవీందర్రెడ్డి,ఏపివో శ్యామల, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, వివిద శాఖల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు జి.అవినాష్,పి.భిక్షపతి, మదన్మోహన్, పరంధాములు, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ నియంత్రికల చోరీ

త్రిపురారం,5జనవరి,ప్రభాతవార్త:

మండలంలోని రాజేంద్రనగర్ గ్రామంఅలో రెండు విద్యుత్ నియంత్రికలు చోరీకి గురి అయిన సంఘటన గురువారం అర్థరాత్రి చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్ర నగర్లో గృహ, వ్యవసాయ అవసరాల కొరకు వినియోగిస్తున్న 25హచ్పి సామర్థ్యంగల మూడు నియంత్రికలలో రెండిటిలోని ఆయిల్, వైండింగ్ చోరీకి గురైనట్టు శుక్రవారం ఉదయం రైతులు గమనించారు. విషయం సంబందిత ఏఈ రవీందర్రెడ్డికి, ఎస్ఐ కైకూరి వీరశేఖర్కు స్థానికులు తెలియజేయడంతో ఘటనా స్థలాన్ని వారు పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు.సుమారు 2 లక్షల విలువగల సామగ్రి చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనతో వ్యవసాయ గృహ అవసరాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ,దీనిని దృష్టిలో పెట్టుకుని పోలీసులు ,పెట్రోలింగ్ పెంచాలని పలువురు కోరుతున్నారు.ఎస్ఐ వీర శేఖర్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలపట్ల రైతులు,గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అవసరం మేరకు నిఘా పెంచుతామన్నారు.

# 89,425 ప్రజాపాలన దరఖాస్తులు

## ఆర్డీవో జగదీశ్వర్రెడ్డి

హుజూర్నగర్టౌన్ జనవరి 5 ప్రభాతవార్త



హుజూర్నగర్ రెవిన్యూ డివిజన్లోని అన్ని గ్రామాలు, పట్టణాలలో శు క్రవారం నాటికి 89,425 ప్రజాపాలన దరఖాస్తులు అందినట్లు హుజూర్నగర్ ఆర్డీవో జగదీశ్వర్రెడ్డిరెడ్డి అన్నారు. శు క్రవారం పట్టణంలోని 20వ వార్డ్లో గల టీచర్ స్కాలనీలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రభుత్వ పథకాలకు దరఖాస్తుల స్పందన విశేషంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలోని 7 మండలాల్లో 76,415, హుజూర్నగర్, నేరేడు చర్ల మున్సిపాల్టీలు కలిపి 13,010 దరఖాస్తులు మొత్తం కలిపి 89,425లు అందాయని తెలిపారు. శనివారం దరఖాస్తుల స్వీకరణకు చివరిరోజు అని అన్నారు. ప్రజాపాలనకు సంబంధంలేని ఇతర దరఖాస్తులు కూడా 12,370లు కూడా ప్రజలు ఈ కార్య క్రమంలో అందజేశారని తెలిపారు. అధికారులు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు చేసుకొనేందుకు వచ్చే ప్రజలకు సహకరించి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చినవారి దరఖాస్తులను పరిశీలి ంచి వాటిలో మార్పులు, చేర్పులు చూపెడుతూ దరఖాస్తులు నింపేపద్ధతిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యరగాని గురవయ్య, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, ప్రజాపాలన అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు నేడు అఖరు

మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అరు గ్యారెంటిల అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన గడువు ఒక్క రోజుతో ముగియనుంది. కార్యక్రమం విజయవంతం కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) మాట్లాడుతూ ప్రజాపాలన అఖరి రోజు కార్యక్రమం ఎంతో కీలమని, ప్రజల స్పందన మేరకు అవసరం అయితే దరఖాస్తుల స్వీకరణకు అదనపు కౌంటర్ల ఏర్పాటు చేయాలని అర్డీఓ చెన్నయ్యకు సూచించారు. ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించే బాధ్యత అధికారులదేనన్నారు. ప్రతి ఒక్కరికి దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు హరిబాబు, జమీరోద్దీన్, శ్రీనివాస్శర్మ, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సామ్యతండా(మిర్యాలగూడరూరల్),జనవరి 5 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మిర్యాలగూడ మండల టీమ్లీడర్, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం సామ్యతండా గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని టీమ్లీడర్ కరుణాకర్రావు, ఈసి కళావతి, సర్పంచ్ ధనావత్ సైదానాయక్తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమావత్ రాహులు, పంచాయతీ కార్యదర్శులు మహ్మద్ తస్లిమ్, పందిరి సుచరిత, గజ్జెల అనిత, గంజి యాదగిరి, శివ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కంప్యూటర్ అపరేటర్ మణి తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్యకి పిహెచ్డి పట్టా

మిర్యాలగూడ, జనవరి 5 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం నందిపాడ్కు చెందిన ద్రైద వీరయ్య ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొందారు. తెలుగు అచార్యులు దాశరథుల నర్సయ్య పర్యవేక్షణలో డక్కలి కుల విజ్ఞానం-సమగ్ర అధ్యయనం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను పట్టా పొందారు. ఓయూ తెలుగుశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం అధ్వర్యంలో పరిశోధనా పత్రాన్ని ఉస్మానియావర్సిటికీ సమర్పించారు. వీరయ్య పిహెచ్డి పట్టా సాధించడంపై ప్రొఫెసర్లతో పాటు నందిపాడ్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు

## డిసిసి మాజీ ఉపాధ్యక్షులు మన్సూర్ అలీ

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త*

రాష్ట్రంలో అర్హులైన అన్ని పేద వరా ్గలకు ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రజాపాలన కార్యక్రమ లక్ష్యమని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూ ర్‌అలీ అన్నా రు. శు క్రవారం 5వ వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకేంద్రంను పరిశీలించి మాట్లాడుతూ అర్హులైన పేదలు శనివారం చివరిరోజు కావునఅందరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ అధికారంలోకి వచ్చి నెలరోజులు దాటకుండానే ప్రభుత ్వపాలన సరిగా లేదని విమర్శించడం అవగాహ నరాహిత్యమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10సంవ త్స రాల కాలంలో అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వలేక పోయారని విమర్శించారు. 5వవార్డులో 348 మంది కుటుంబాలు ప్రజాపాలనలో పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు.



ఈకార్యక్రమంలో ప్రజాపాలన అధికారులు సతీష్, వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు, ప్రజలు పాల్గొన్నారు

## ప్రభుత్వపథకాలు అందించడంకోసమే ప్రజాపాలన కార్యక్రమం


*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 5 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ప్రభుత ్వ పథకాలు అందించడం కోసమే ప్రజాపాలన కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలప్రజలు అరు గ్యారంటీలు పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించే అధికారులు నిరక్షరాసు ్యలైన గ్రామీణ ప్రజలు దరఖాస్తులు నింపడంలో ఇబ్బ ందులు పడుతుంటే సహకరించి వారు ప్రభుత్వపథకాలు పొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య, మాజీ సర్పంచ్ చకె ్కర వీరారెడి ్డ, కుందూరు శ్రీనివాసరెడ్డి, చక్కెర రాంబాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తో సాధ్యం

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త*



పేద ప్రజల కళ్లలో ఆనందం నింపే ఇందిరమ్మరాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషా అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని పలువార్డులలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలోని ఆరు గ్యారటీలను పొందాలంటే ప్రజలందరు ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజాపాలన కార్య క్రమం నిరంతర ప్రక్రియ అని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మెట సుబ్బరాజు, పోతుల జ్ఞానయ్య, దాసరి పున్నయ్య, కంకణాల పుల్లయ్య, చప్పిడి సావిత్రి, ఇట్టిమళ్ల బెంజిమన్, ఇట్టిమళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఆలేటి లింగమ్మ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు ఆలేటి శ్రీశైలంకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో నేటి నుండి బొత్త ఫౌండేసన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ గ్రామ అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, గ్రామ ఉపాధ్యక్షులు సాగరాజు బొత్త రాజు, ఆవుల వెంకటేశం, ఆలేటి రామదాసు, ఆలేటి గోపాలు, మంగళ బాల పోశయ్య పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జనుకల శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి, జేతురామ్ తండా, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులను చేసుకోవాలని కోరారు. అనంతరం శనివారం నిర్వహించబోయే ప్రజాపాలన గ్రామాలు కోనాపురం, దయ్యం బండ తండా, వేల్పుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. 6వ తేదీతో మండలంలో ప్రజాపాలన కార్యక్రమం ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇమ్మడి మల్లప్ప, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, నునావత్ లలిత, ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, ప్రతిభా రాజేష్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ

*మోత్కూర్ ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్స వాలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యువజన సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో జనవరి 12, 13, 14 తేదీలలో భువనగిరి సీఎస్ఎన్ఆర్ జూనియన్ కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించే యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాలు పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. యువజన సంఘాలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గిరివర్ధన్, ఉపాధ్యాయులు నాయకులు, సోమవారం శంకర్, మద్దురి జంగయ్య, నరేష్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రజాపాలనలో వినతి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం గోపాల్ గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మోత్కుపల్లి వెంకటేష్, ఇంచార్జ్ సర్పంచ్ చిక్కుడు ఆంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఊరి నుండి ఉపాధి కోసం కర్కపట్ల ఫార్మా కంపెనీకి పోవడానికి రోడ్డు సరిగ్గా లేక యాక్సి డెంట్లు జరుగుతున్నాయని, రోడ్డును ఏర్పాటు చేయాలని, పిల్లలు చదువుకోవడానికి ఈసీఐఎల్‌కు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రతి సంవత్స రం బతుకమ్మ పండుగ రోజున బతుకమ్మలను చెరువలో వేయటాని చాలా ఇబ్బందిగా ఉందని, మెట్లు ఏర్పాటు చేయాలని, పేద ప్రజలు పెండ్లిలు చేసుకోవడానికి గ్రామంలో ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్టు తెలిపారు.

## సంక్రాంతి సంబురాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*వలిగొండ, ప్రబాతవార్త :*



ఈ నెల 12,13,14 తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సౌజన్యంతో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించనున్న క్రీడల పోటీల వాల్ పోస్టర్లను యువజన సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్, కుసంగి రాములు, చెలుకూరి సత్తిరెడ్డి, మస్కు నర్సింహా, నానచర్ల రమేష్, మోహన్, యాదగిరి, కంకల శ్రీనివాస్, వంశీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నూతన ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

## -ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్

మోత్కూర్ ప్రభాతవార్త:

పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, నూతన ప్రభుత్వం వెంటనే సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పలు పాఠశాల కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన శాంతి కుమార్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని తెలిపారు. 1936 ఆగస్టు 12న ఏర్పడి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులను, యువతీ, యువకులను ఏఐఎస్ఎఫ్ ఏకం చేసిందన్నారు. స్వాతంత్ర్యానంతరం అందరికి సమానమైన, శాస్త్రీయ విద్య అందాలని పోరాడిన సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల కావాలని, సంక్షేమ హాస్టల్లు ఏర్పాటు చేయాలని, స్కాలర్షిప్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. విద్యా వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఆ పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఉప్పుల శాంతి కుమార్ పిలుపునిచ్చారు. నూతన ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని శాంతి కుమార్ డిమాండ్ చేశారు. మోత్కూర్ మండల కేంద్రంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, అరవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి పథంలో దూసుకుపోదాం

## -ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

గుండాల, ప్రభాతవార్త :

రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేస్తాం, పార్టీల తారతమ్యం లేకుండా సంక్షేమ అభివృద్ధి పనుల్లో దూసుకుపోదామని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మధ్యకే వచ్చిందని, అభయహస్తం ఆరు గ్యారెంటీల ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని, ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించిందని, యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అన్నారు. అలాగే ఉచిత వైద్య సహాయం కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో అందాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ కింద రూ.5లక్షలను రూ.10లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. గ్యారెంటీ పథకాలు ప్రతి పేదవాడికి అందాలని, ఒక్క రూపాయి ఖర్చు కాకుండా పూర్తి పారదర్శకంగా ఒక్క ధరఖాస్తుతో 5 గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతాయని, రేషన్ కార్డులు లేని వారికి మంజూరు చేయడం జరుగుతుందని, జిల్లా మంత్రుల సహకారంతో రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుండాల మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీ.హెచ్.కృష్ణారెడ్డి అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను, ధరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరిస్తూ, గ్రామంలో 6వ తేదీ వరకు కూడా ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చునని, స్వీకరించిన ధరఖాస్తులను క్రోడీకరించి కంప్యూటరీకరణ చేయించడం జరుగుతుందని, ప్రతి దశలో పనులు పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యం, ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో తహసిల్దార్ జలకుమారి, ఎంపీపీ అమరావతి శోభన్, జిల్లా పరిషత్ కో.ఆప్షన్ మెంబర్ ఎండీ ఖలీల్, ఎండీవో శ్రీనివాస్లు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్రెడ్డి, సింగిల్విండో చైర్మన్ లింగాల భిక్షం, మండల కో.ఆప్షన్ సభ్యులు ఎం.డి.షర్ఫుద్దీన్, సర్పంచ్ల ఎంపీటీసీల ఫోరం కన్వీనర్లు, దార సైదులు, బొంగు శ్రీశైలం, సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, ఎంపీటీసీ కంచాల సుశీల అంజిరెడ్డి, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపురంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘు నాథపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు నియో జక వర్గ శాసనసభ్యులు బీర్ల ఐల య్య క్యాలెండర్ ఆవిష్కరణ జ రిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ నేత, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బల్ల యదేష్ నేత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం ప్రశాంత్ నేత, కటకం గణేష్ నేత, కటకం శివ నేత, బల్ల మురళీ నేత, బింగి నరేందర్ నేత, సామల పరమేష్ నేత, బల్ల హరీష్ నేత, నారాయణ లలాయ నేత, కలకుంట్ల చిన్న పోచయ్య, దొంకేన భాస్కర్ గౌడ్, కలకుంట్ల సంపత్, బెదేన నరేందర్, బింగి గణేష్ నేత, గణపురం నర్సింలు, బల్ల నరహరి నేత, బూరెల స్వామి నేత, విరాబతిని మణికంఠ నేత, ఎలిగేటి ఆంజనేయులు నేత, యేంగల్ దాస్ సిద్దులు, ఆడేపు సత్యనారాయణ నేత, రేగొండ వెంకటేష్ నేత, రచ్చ బాలయ్య, కుందనాపెల్లి లక్ష్మయ్య, కొమ్మగాని శంతయ్య, కందుకూరి సత్యనారాయణ, బొడ్డు పాండరి, ఎలా సత్తయ్య, సీసా పోచయ్య, వొడ్డకొండ నారాయణ, బాతెమ్ అశోక్, గోరెంకల అనిల్, రచ్చ నర్సింలు నేత, గోర్ల రాములు పాల్గొన్నారు.

# కాల్వపల్లిలో దరఖాస్తుల స్వీకరణ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ జరిగింది. తహసిల్దార్ దామోదర్, మండల అధికారులు, పూర్ణచందర్రావు, ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ, వార్డు సభ్యులు, కల్లెం పందు గౌడ్, ఇంజ సోనీ స్టీవెన్, ఇంజ శ్రీరాములు, పెంట సిద్దులు, పెంట ఆంజనేయులు, కాకల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి వార్త



# జాల గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

రాజాపేట ప్రభాతవార్త:



ప్రజాపాలనలో భాగంగా జాల గ్రామంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించి ఆరు గ్యారెంటీ పథకములకు గాను దరఖాస్తు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మాధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు ఎంపీఓ దినకర్, ఏవో మాధవి, విద్యుత్ శాఖ తరపున అంబాల నరసింహులు గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం, ఉపసర్పంచి నరసింహులు, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉమేష్, యువకులు ముత్యం రెడ్డి, శ్రావణ్ కుమార్, కొల్లూరు రమేష్, మునిగంటి ఉమేష్, వార్డు సభ్యులు ఉండ్రా సింగ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మానుపాటి నరసింహులు, కొన్యాల మల్లారెడ్డి, నర్సి రెడ్డి, మునిగడ్డ వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి రూ.25వేలు విరాళం అందజేసిన చట్లపల్లి శ్రీధర్ మంజుల దంపతులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రఘునాథపురం శ్రీ ధనలక్ష్మి మెడికల్ హాల్ యజమాని చెట్లపల్లి శ్రీధర్ మంజుల దంపతులు శ్రీ స్వామివారి ధూప దీప నైవేద్యంకు ఫిక్స్ డిపాజిట్కు ఆయన పుట్టినరోజు సందర్భంగా రూ.25వేలు శుక్రవారం అందజేశారు. ఆలయంలో శ్రీ స్వామివారికి సమర్పణ చేసి అనంతరం ఆలయ కమిటీ సభ్యుల భక్తుల సమక్షంలో దేవస్థానం వైస్ చైర్మన్ రాచకొండ స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ దంపతులకు ఆలయ అర్చకులు శ్రీ సాయికిరణ్ చార్యులు యాదగిరి చార్యులు వేద ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ శ్రీధర్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ దంపతులను శ్రీ స్వామివారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొడ్డుల వెంకటేశం, సామల భాస్కర్, వల్లకాటి బాబురావు, చింతపండు శ్రీధర్ రావు, గంజి పాండురంగం, కటకం సంతోష్, ఉప్పల రమేష్, చిప్ప సుదర్శన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్రను దిగ్విజయం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త

అతిపురాతనమై వెలుగొందుతున్న హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 9వ తేదిన జరుగు శోభాయాత్రను విజయవంతం చేయాలని ఈవో గుజ్జుల కొండారెడ్డి పుర ప్రముఖులను కోరారు. శుక్రవారం స్థానిక రామాలయంలో శోభాయాత్రసన్నాహక సమావేశం ఏర్పాటుచేసి ప్రసంగించారు. ఆరోజు ఉదయం కార్యక్రమాలను సభ్యులకు తెలిపారు. రెండవ అతిపెద్ద పండుగ అయిన శోభాయాత్రను అన్నివర్గాల ప్రజలు, భక్తులు, మహిళలు విశేషంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు. ధనుర్మాసం సందర్భంగా దేవాలయంలోఉదయం ప్రా తఃకాలార్చన, విష్ణుసహస్రం, గోదా,రామానుజ అష్టోత్తరాలు, తిరుప్పావై సేవాకాలం లాంటి వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. నీరాజనాలతో మహిళలు హారతులు ఇచ్చారు. సాయంకాలం ముకుందమాల స్తోత్రాన్ని పఠిస్తూ పల్లకీసేవ నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,పురప్రముఖులు గుండా రమేష్, కోటా సూర్యప్రకాశరావు, గొట్టె రామయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సైదులుగౌడ్, కోట వెంకటనర స్ంహమూర్తి, పులిచింతల నా రాయణరెడ్డి, కంచర్ల అరవింద్‌రెడ్డి, జక్కుల శంభయ్య,



బాచిమంచి కొండయ్య, కామిశెట్టి నందయ్య, ఆకుల రాము, చిక్కుళ్ల లింగయ్య, గల్లా వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, వివిధ సంఘాల నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, అర్చకులు రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రామకృష్ణమాచార్యులు, స్థానాచార్యులు, మహిళలు పెద్ద ఎత్తున ఈసమావేశానికి హాజరయ్యారు.

# ఘనంగా సహస్రనామాలతో కుంకుమార్చనలు

మేళ్లచెరువు జనవరి 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధను ర్మాస ఉత్స వ కార ్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సందర్భంగా అమ్మవార్లకు సహస్రనామాలతో కుంకుమార్చనలు, అభిషేకములు, సప్తహారతులు, 21వభాగం తిరు ప్పావై పాశురపఠనములు, ప్రవచనములు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోప ూనక ృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయితీలలో 6వ తేదివరకు దరఖాస్తులు ఇవ్వాలి

## - తహసిల్దార్ జ్యోతి

మేళ్లచెరువు జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని ఎర్రగట్టుతండాలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామపంచాయితీపరిధిలోగల ప్రజలంతా తమతమ గ్రామపంచాయితీలలో 6వ తేద శనివారం సాయంత్రం వరకు ప్రజాపాలన దరఖాస్తులను ఇవ్వాలనికోరారు. ప్రభుత్వ ఆరు గ్యారంటీల పథకాలగురించి, దరఖాస్తుల స్వీకరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, సర ్పంచ్ భూక్యా పద్మ, జిపి కార్యదర్శి లావుడ్య రవీంద్రనాయక్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, ఎంపీవో వీరయ్య, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, విద్యుత్ ఏఈ ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్, ఏపిఎం శ్రీనివాస్, ఈసి సందీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకన్న, అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తండాప్రజలంతా పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎంపిడివో మహమ్మద్ ఇసాక్ హుస్సేన్

మేళ్లచెరువు జనవరి 5 ప్రభాతవార్త



మండలంలోని మంగలికుంటతండాలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో ఎంపిడివో మహమ్మద్ ఇసాక్ హుసే ్న్‌మాట్లాడుతూ పేదల సంక్షేమమే ఆరు గ్యారంటీ పథకాల ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వ పథకాల గురించి దరఖాస్తుల స్వీకరణ, నింపేవిధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, సర్పంచ్ భూక్యా రవినాయక్, జిపి కార్యదర్శి బండ రామకృష్ణ, డిప్యూటి తహసిల్దార్ నాగేశ్వరరావు,పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మంత్రిప్రగడ శశిధర్, ఏపివో శైలజ, ఈసి కృష్ణమోహన్, విద్యుత్ సబ్ ఇంజనీర్ నజీర్, సీహెచ్‌వో కృష్ణయ్య, వ్యవసాయాధికారి వీరనాగరాజు, అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తండాప్రజలంతా పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న అయోధ్య అక్షింతల పంపిణీ

నేరేడుచర్లటౌన్ జనవరి 5 ప్రభాతవార్త

అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కలశాలలో పంపించిన అక్షింతల పంపిణీ నేరేడుచర్ల పట్టణం, మండలంలో ముమ ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం మున్సిపాల్టీపరిధిలోని 11వ వార్డులో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇంటింటా పంపిణీ కార్య క్రమం చేపట్టారు. అక్షింతలతోపాటు రా మమ దిరం చిత్రపటం వివరాలతో కూ డిన కరపత్రాన్ని అందజేశారు. జై శ్రీరా నినాదాలు చేస్తూ గృహల ముందుకు వస్తున్నారు. గృహస్తులు వారికి స్వాగ తం పలుకు తూ సంప్రద ాయం బద్ధంగా భక్తి శ్రద్ధలతో ఎంతో పవిత్రమైన అక్షింతలను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, పద్మావతి, జ్యోతి, మంజుల, శైలజ, గీత, శోభ, రజిని, కరుణ, పద్మ, రమ తదితరులు పాల్గొన్నారు.






# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎన్టీఆర్ అభిమానులు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం నాయకులు ప్రముఖ నటుడు నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్)చిత్రపటంతో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హీరో అంటే కేవలం నటనకేపరిమితం కాకుండా పేదలకోసం సేవచేయడం మా అభిమాన నాయకుడు జూనియర్ ఎన్టీఆర్‌కు మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. ఆయన అభిమానసంఘంగా పట్టణంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు కర్నె రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ రాంగోపి, ఆవుల పాపి,గోరె వీరబాబు, నిమ్మల వెంకటేశ్వర్లు, నారబోయిన నర్సింహారావు, పర్వతం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన బిసి సంఘం నాయకులు గోసుల వీరబాబు ఇటీవల అకాల మరణంచెందగా మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరె డ్డి అతని నివాసానికి వెళ్లి గోసుల వీరబాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదారి ్చ పరామర్శించి సానుభూతి తెలిపారు. అలాగే పట్టణంలోని 11వ వార్డ్‌కు చెందిన ఎస్‌విఎల్‌ఎన్ మోడ్రన్ రైస్‌మిల్ పార్టనర్, కమ్యూనిస్ట్ నాయకుడు దివంగత పశ్య వెంకటరెడ్డి అకాల మరణంపట్ల సంతాపాన్ని వ్యక్తంచేస్తూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్పడం జరిగింది. ఈ కార ్యక్రమంలో ఎమ్మెల్యే ్య వెంట జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కెవిఎం.రెడ్డి, మీసాల కిరణ్‌కుమార్, భూక్యా చంద్రమౌళి, బెల్లంకొండ అమర్, ములకలపల్లి రాంబాబు తదితరులు

# విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని పెంపొందించాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 5 ప్రభాతవార్త



విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఈ.సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల జిల్లా ప రిషత్ ఉన్నతపాఠశాలలో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాలు అమలు, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయ కరదీపిక అభ్యసన పుస్తకంపై సమీక్ష నిర్వహించి ఉపాధ్యాయులు సందేహాలను నివృత్తి చేశారు. నేరేడుచర్ల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో ఎస్.ఎల్.ఎన్ కార్యక్రమ నిర్వహణపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎన్.ఓ పి.సత్యనారాయణరెడ్డి, ఆర్పిలు షఫీ, శ్రీధర్, సి.ఆర్.పి.పద్మ, కాంప్లెక్స్ పరిధి పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే ప్రజా పాలన: ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

పెద్దవూర, జనవరి 5 ప్రభాతవార్త:

పేదల సంక్షేమం కోసమే ప్రజా పాలన అని మిర్యాలగూడ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎంపీపీ అనురాధసుందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ నడ్డి లింగయ్య, పబ్బు గిరి, కోట అంజి, డాకు, విజయకుమార్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తుంగతుర్తి, జనవరి 5 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తుంగతుర్తి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంల శుక్రవారం రోజు నూతన సంవత్సర క్యాలెండ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ శ్రీనాథ్, అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి పుల్లయ్య, కోశాధికారి సంపత్‌రావు, రాష్ట్ర నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, యాదగిరి, సూదగాని రాజయ్య, కార్యవర్గ సభ్యులు సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దాసు, లింగయ్య, లక్ష్మమ్మ, కృష్ణారెడ్డి, సుదర్శన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి

మాడ్గులపల్లి, జనవరి 5 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, మాడ్గులపల్లి తహశీల్దార్ జమీరుద్దీన్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని చిరుమర్తి గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాంపల్లి శ్రీశైలం, ఎపిఎం నిజామోద్దీన్, ఆర్ఐలు అక్తర్, రేణుక, ఏఈఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగార్జునసాగర్, జనవరి 05, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాలలో 1981 82 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు నాగార్జునసాగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గంజి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల అనంతరం కలుసుకున్న మిత్రులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి విషయాలను ఒకరికొకరు పంచుకున్నారు.

## దివిస్ పరిశ్రమ తోడ్పాటు ప్రశంసనీయం

చిట్యాల రూరల్, జనవరి 05, ప్రభాతవార్త:



ప్రభుత్వ బడులు, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న దివిస్ లేబోరేటరీస్ సేవలు ప్రశంసనీయమని సర్పంచి రత్నం పుష్పమ్మ నర్సింహ్మ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో దివీస్ లేబరోటరీస్ లిమిటెడ్ యాజమాన్యం సౌజన్యంతో వైద్యుడు డా. జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం సర్పంచి ప్రారంభించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల దివిస్ యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, విద్యార్థులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, దివిస్ సిఎస్ఆర్ ఇంచార్జి వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## మేళ్లచెరువు గ్రామపంచాయితీ రికార్డులు సీజ్

మేళ్లచెరువు జనవరి 5 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డీఎల్‌పీవో సాంబిరెడ్డి, ఆడిటర్లు సందీప్, సైన్‌ఖాన్ ఈ నలుగురు అధికారులు శుక్రవారం మేళ్లచెరువు గ్రామపంచాయితీ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులన్నీ పరిశీలించారు. క్యాష్‌బుక్, మినిట్స్ రిజిస్టర్, ఎస్టిమేట్స్ రిజిస్టర్, సీఎస్ఆర్ ఫండ్ రిజిస్టర్‌లను సీజ్ చేసి అధికారులు తమవెంట తీసుకెళ్లారు. నిధులు రాబడి, ఖర్చుల విషయంలో అనేక అవకతవకలు జరిగాయని, కొందరు వ్యక్తులు జిల్లా కలెక్టర్‌కులిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు అధికారులను పంపినట్లుగా తెలుపుతున్నారు.

## ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్‌లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్ మొదటి లెవల్‌లో ప్రతిభ చూపించి ప్రాథమిక పాఠశాలనుండి 86 ఉన్నతపాఠశాలలనుంచి 127మంది విద్యార్థులు రెండవ లెవల్‌కు ఎంపికైనట్లు డిజిఎం సుధాకర్, ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. ఐఎన్‌టిఎస్‌ఓలో ప్రతిభచూపిన విద్యార్థులకు మెడల్స్, ధృవపత్రాలను శుక్రవారం అందజేసి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. మా పాఠశాలలో చిన్ననాటి నుండే విద్యార్థులను అవసరమైన విజ్ఞానాన్ని అందిస్తూ వివిధ పోటీ పరీక్షలకు వారిని సంసిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్‌లు ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, నాగకన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కబడ్డీ బాల, బాలికల జట్ల ఎంపిక

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 5 ప్రభాతవార్త

ఈనెల 11వ తేదినుండి 14వరకు సిద్దిపేటలో జరిగే అంతర్ జిల్లా 49వ జూనియర్ కబడ్డీ పోటీలకు ఈనెల జనవరి 7వ తేది (ఆదివారం) హుజూర్‌నగర్ స్థానికప్రాథమిక ఉన్నతపాఠశాలలో సెలక్షన్స్ నిర్వహించబడును. ఈ పోటీలలో పాల్గొనే బాలురు, బాలికలు 5-2-2004 తర్వాత జన్మించినవారై ఉండాలి. బాలురు 70 కేజీలలోపు, బాలికలు 65 కేజీలలోపు ఉండాలి. ఈ సెలక్షన్స్ సూర్యాపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గోమాతల హత్యలకు పాల్పడుతున్న వారిని మరింత కఠినంగా శిక్షించాలి

-- గర్భిణీ గోమాత బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

శంకరపట్నం, ప్రభాత వార్త:

గర్భిణీ గోమాతను హతమార్చడం దారుణమని, గో చట్టాలను లెక్కచేయకుండా గోమాతల హత్యలకు పాల్పడుతున్న దుండగులపై మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మొలంగూర్ లో గర్భిణీ గోమాత హత్య చేసిన వారికి చట్టపరంగా తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలం లోని మొలంగూర్‌లో హత్యకాబడ్డ గర్భిణీ గోవు బాధిత కుటుంబాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గర్భిణీ గోవును అమానుషంగా హత్య చేయడాన్ని బిజెపి జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, హిందువులు పవిత్రంగా భావించి, ఆరాధ్య దైవంగా కొలిచే గోమాతల పట్ల కొందరి వైఖరి మూర్ఖంగా ఉందన్నారు. గోమాతను పూజించే సంస్కృతిలో హిందువులు ఉంటే ఇతర వర్గానికి చెందిన కొందరు గోవులను అమానుషంగా హతమార్చడం అలవాటుగా మార్చుకున్నారని అన్నారు. గో హత్యలపై కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిన చట్టాలను కూడా లెక్కచేయకుండా దుండగులను గోమాతలను హత్య చేస్తున్నందున వారి పట్ల మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో



బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు అలివెళ్ళి సమ్మిరెడ్డి, జెల్ల సుధాకర్, దండు కొమురయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, కేశవపట్నం మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, బూత్ అధ్యక్షులు తుమ్మరాజు, గాజుల మల్లేష్, అశోక్, మాచర్ల కుమార్, బోడ తిరుపతి రెడ్డి, సంతోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ని ఆవిష్కరించిన మల్యాల సిఐ కోటేశ్వర్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పురగిరి క్షత్రియ (పెరుక) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం మల్యాల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ బిల్లా కోటేశ్వర్ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్ఐ కుమారస్వామి పెగడ పల్లి ఎస్ఐ సతీష్, సంఘ అధ్యక్షులు కోటి మల్లేశం, ఉపాధ్యక్షులు పత్తిపాక రాజన్న, ప్రధాన కార్యదర్శి దొమ్మాటి తిరుపతి, మల్యాల ఉప సర్పంచ్ పోతురాజు శ్రీనివాస్, శ్రీధర్, అంజయ్య, రవి, మల్లేశం పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డు కార్మికుల లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలి



గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి రిటైర్డు కార్మికుల లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సింగరేణి సిఅండ్ఎండిని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక లేఖ ద్వారా కోరారు. లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డ్ ఏరియర్స్ చెల్లింపు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగ విరమణ పొందిన తరువాత వచ్చిన సిఎంపిఎఫ్ డబ్బులతో కుటుంబ అవసరాల నిమిత్తం ఖర్చవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని, సుమారు మూడు నెలలు అయినప్పటికీ ఇంత వరకు లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించకపోవడంపై రిటైర్డుకార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, సింగరేణి వ్యాప్తంగా రిటైర్డు కార్మికుల చెల్లింపునకు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నారని, సింగరేణిలో మూడు నుంచి నాలుగు దశాబ్దాలు సంస్థలో పని చేసి సంస్థ ప్రగతికి పాటుపడినప్పటికీ వారికి సకాలంలో బకాయిలు చెల్లించాలి కానీ జాప్యం సరికాదని, వెంటనే ఎట్టి పరిస్థితుల్లో రిటైర్డు కార్మికులకు చెల్లించాల్సిన లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని వారు లేఖ ద్వారా కోరారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

మల్యాల, ప్రభాత వార్త:



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మల్యాల మండలంకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాలలో తన నివాసంలో ఉన్న జీవన్ రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి బొకెలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అభయహస్తం దరఖాస్తుల డాటా ఎంట్రీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

వార్డు సభల్లో స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తులను ఈ నెల 17వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థలో శుక్రవారం నుంచి కంప్యూటరీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. డేటా ఎంట్రీ స్పెషల్ ఆఫీసర్ అవోక్ కుమార్, రామగుండం కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ డేటా ఎంట్రీ జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. గత నెల 28వ తేదీన వార్డు సభలు ప్రారంభం కాగా, శుక్రవారంతో ముగిశాయి. వార్డు సభల్లో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారి నుంచి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం జనవరి 6 ఆఖరు తేదీ కావడంతో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా శనివారంతో ముగియనుంది. కాగా శుక్రవారం 4, 38, 49, 50 డివిజన్లలో





వార్డు సభలు నిర్వహించారు. ఈ డివిజన్‌ల నుంచి దాదాపు 3500 దరఖాస్తులు వచ్చాయి. వార్డు సభల ప్రారంభం నుంచి శుక్రవరం వరకు సుమారు 40వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అంచనా.

# సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల గ్రామానికి చెందిన ఇందుర్తి రాజేశం ఇటీవల మరణించగా వారి నేత్రాలను ఇద్దరి అంధులకు దానం చేసి చూపును ప్రసాదించారు. కాగా శుక్రవారం రాజేశం స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ వారి జ్ఞాపికను అందజేసి డాక్టర్ భీష్మాచారి నేత్ర శరీర దానంపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, సహకరించిన ఇందుర్తి రాజయ్య, కుమారస్వామి, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు నేత్రా, శరీర దానంపై అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, పృథ్వీరాజ్, ఓదెల సభ్యులు కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశం, సంతోష్, మల్లేశం, సారంగం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, త్రివేది అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

# చెడు వ్యసనాలకు బానిసలవద్దు

– ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు

ముత్తారం, ప్రభాతవార్త.

యువత చెడు వ్యసనాలకు బానిసలవద్దని, బావి భారత పౌరులుగా ఎదగాలని ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు అన్నారు. ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఏరియా వద్ద యువకులకు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల జరిగే ఆరోగ్యపరమైన నష్టాలు, విక్రయ వల్ల నమోదయ్యే కేసులపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తుకు బానిసలైతే భవిష్యత్ చిత్తవుతుందని, మత్తుకు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, యువత మంచి పౌరులుగా ఎదగాలని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల బారీన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన యువకులకు వివరించారు.



# స్వీయ నియంత్రణ చర్యలు పాటించండి

– ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలని ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ అన్నారు. శుక్రవారం ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 ఉపరితల గనిలోని సైట్ ఆఫీస్, బేస్ వర్క్‌షాపలలో కోవిడ్‌పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయని, అందరూ కూడా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కులను ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మెనేజర్ కోటయ్య, బేస్ వర్క్‌షాప్ విభాగాధిపతి జివి.సత్యనారాయణ, సంక్షేమాధికారి సాయికృష్ణలతోపాటు అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్ద పీట

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు, జనవరి 05, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్ద పీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వై.ఎస్.ఎన్.గార్డెన్‌లో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం జనగామ నియోజకవర్గంలోని బొజ్జ సంధ్యారెడ్డి పెంబర్తి గ్రామంలో ది మదర్ ఎడ్యుకేషన్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తన సొంత ఖర్చులతో కుట్టుమిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు ముందుగా ఆరు గ్యారెంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ .. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఆర్థికంగా, రాజకీయపరంగా ఎదగాలని ఆకాంక్షించారు. బీసీ వెల్ఫేర్ సొసైటీల మంత్రితో మాట్లాడి సహాయ సహకారాలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.కోమటిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షుడు ఆరే ప్రశాంత్, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ గంధమాల అశోక్, పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఏజాజ్, మండల అధ్యక్షుడు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షుడు నీలం పద్మా, మోటకొండూర్ మండల అధ్యక్షుడు ఝాన్సీ, ఆకవరం మోహన్‌రావు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, బీధన భాస్కర్, కర్రే అజయ్, పెరపు సిద్దులు, జూకంటి రమేష్, పిక్క శ్రీనివాస్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 5 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ వాసులు ప్రయాణించొచ్చు

## జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసి బస్సులలో బాలికల, మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఉచిత ప్రయాణం కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముద్రణ చేసిన తెలంగాణ ప్రాంత చిరునామా కలిగిన ఆధార్ కార్డ్ కూడా చూపించి ప్రయాణం చేయవచ్చని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు.ఆధార్ కార్డ్ తో పాటు,డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డ్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు నివాస అడ్రస్‌తో జారీ చేసిన గుర్తింపుకార్డ్‌లు దివ్యాంగులు,సీనియర్ సిటిజన్ సంక్షేమ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపుకార్డులను చూపించి ఏదైనా ఒరిజినల్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) బస్సులలో మహాలక్ష్మి



పథకం అమలులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని వయసుల బాలికలు, మహిళలు,ట్రాన్స్ జెండర్స్ కుఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ జీ.వో. ఎంఎస్. నెంబర్ 47ను జారీ చేసిందని ఆయన తెలిపారు.అట్టి ఉత్తర్వుల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా ఆర్డినరీ (పల్లె వెలుగు, మినీ పల్లె వెలుగు), డిస్ట్రిక్ట్ ఎక్స్ప్రెస్, బస్సులలో తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తూ విధిగా గుర్తింపు కార్డులైన ఆధార్, ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ సెక్టార్ జారీ చేసిన ఐడి కార్డు, డిజేబుల్, సీనియర్ సిటిజన్స్ డైరెక్టరేట్ జారీ చేసిన గుర్తింపు కార్డ్‌లు ఒరిజినల్ చూపించి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందాలని ప్రజలకు ఆయన ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

## నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం




**కట్టంగూర్, జనవరి 5,ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీతోనే పేదలకు అన్నివిధాలుగా మేలు చేకూరుతుందని నకిరేల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచి చెనగోని సతీష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తే 6 గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేస్తాం అన్ని చెప్పిన వెంటనే ఆచరణలోకి తీసుకువస్తుందన్నారు. 48 గంటల్లోనే మహిళలకు ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి, ఆరోగ్యపథకం ద్వారా 10 లక్షలకు పెంపు స్కీమ్‌లను అమలు చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,స్పెషల్ ఆఫీసర్ విజయేందర్‌రెడ్డి,పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సి ంహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్,మండల తహశీల్దార్ డొంకెన స్వప్న,ఎంపిడిఓ పోరెండ్ల సునీత,ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎపిఎం చౌగోని వినోద, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

# తగ్గిన ఉష్ణోగ్రతలతో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి..)

రాత్రి వేళల్లో వేకువజామున ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. ఎముకలు కొరికే చలికి పలు సందర్భాల్లో జనజీవనం కొన్ని సమయాల్లో స్తంభించిపోతుంది. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పుల కారణంగానే రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంటుంది. ఈ నేపధ్యంలో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. రెండు, మూడు దుప్పట్లు కప్పుకున్నా, మంకీ క్యాపులు పెట్టుకున్నా చలిని మాత్రం తట్టుకోలేక పోతున్నారు. వృద్దుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎంతో మంది జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో భాదపడుతున్నారు. దీంతో ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా వైరస్ వ్యాపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి రావడంతో ఆందోళన చెందుతున్న ప్రజలు పరీక్షల నిమిత్తం ఆసుపత్రుల బాట పడుతున్నారు. లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని భావిస్తున్నారు. జనరల్, ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు రోగులకు పరీక్షలు చేస్తున్నారు. వైద్యులతో పాటు మందులను కూడా అందుబాటులో ఉంచుతున్నారు. గత 20 రోజులుగా కరోనా వేరియెంట్ జెఎన్1 ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండడంతో టెస్టులు చేయించుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా కరోనా కేసులు నమోదైన దాఖలాలు లేవు. వాతావరణంలో మార్పుతో జ్వరం, దగ్గు, జలుబు రావడంతో ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదు. టైఫాయిడ్ జ్వరం కూడా సోకుతుంది. దీంతో వైద్య సిబ్బంది అప్రమత్తమై వైద్య సేవలు అందిస్తున్నారు. జనవరి నెలంతా చలితో వణికిపోక తప్పదు. చల్లటి గాలులు కూడా వీస్తుండడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చలి గాలి చెవుల్లోకి పోకుండా జాగ్రత్తలు చేపట్టారు. వైద్య సిబ్బంది కూడా జ్వరం, దగ్గు, జలుబుకు ఆందోళన చెందాలిన అవసరం లేదని మందులు వాడితే తగ్గిపోతుందని సూచిస్తున్నారు. దీంతో జనం ఉపశమనం పొందుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో గృహ విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. ఇళ్లల్లో ప్రజలు అంతగా ఫ్యాన్లు కూడా ఉపయోగించడం లేదు. స్వెట్టర్లను ధరించి చలిని తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాటర్ హీటర్లకు డిమాండ్ పెరిగింది. రెండు పూటలా వేడి నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. చలి నీళ్లను ఉపయోగిస్తే జ్వరం, జలుబు వస్తుందని వేడి నీళ్లను వాడక తప్పడం లేదు. జలుబు, దగ్గు, జ్వరం వచ్చిన వారు గోరు వెచ్చని నీళ్లను తాగుతున్నారు. ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడంతో అనారోగ్య సమస్యల నుండి బయట పడుతున్నారు. అంతే కాకుండా మద్యరాత్రి నుండే పొగమంచు విపరీతంగా కురుస్తుంది. ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. ఉదయం 9 గంటల వరకు పొగ మంచు తీవ్రంగా ఉంటుంది. పొగ మంచు కారణంగా పలుచోట్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. వాహన చోదకులు పొగ మంచుతో ఉదయం వేళల్లో సైతం లైట్లు వేసుకుని వెళ్లాల్సి న పరిస్థితి నెలకొంది. మరో నెల రోజుల పాటు ప్రజలకు చలి, పొగ మంచు కారణంగా ఇబ్బందులు తప్పవు. ఏది ఏమైనప్పటికీ పెరుగుతున్న చలి తీవ్రతను తట్టుకునేందుకు అనారోగ్యానికి గురి కాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఈ మేరకు గ్రామాల్లో వైద్య సిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

# ప్రోస్థోడాంటిక్స్‌పై జాతీయ స్థాయి వెబినార్

**నార్కట్‌పల్లి, జనవరి 5 ప్రభాతవార్త**

ఫుల్ మౌత్ రిహాబిలిటేషన్ మరియు అక్లూషన్ పై నార్కట్‌పల్లి మండలంలోని కామినేని ఇన్స్ టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వెబినార్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న కళాశాలలకు చెందిన 518 మందికి పైగా విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొని తమ తమ అనుభవాలను నూతన ఆవిష్కారాలను పంచుకున్నారు.ప్రధాన వక్తలుగా వ్యవహరించిన బెంగళూరు ప్రభుత్వ డెంటల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా॥అనూప్ నాయర్, చెన్నై సవితా డెంటల్ కళాశాల ప్రొఫెసర్ డా॥సురేష్ వి.భట్ వెబినార్ అంశాలపై సమగ్రంగా విశదీకరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కామినేని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ చైర్మన్ కామినేని సూర్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ డా॥శశిధర్, ప్రిన్సి పల్ ఆర్గనైజింగ్ చైర్మన్ డా॥పి.మహేశ్, ప్రోస్థోడాంటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా॥అనులేఖ, ప్రొఫెసర్ సైంటిఫిక్ కబిటి చైర్మన్ డా॥సుధీర్ యన్, తదితర వైద్యుల బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వసతిగృహాన్ని తనిఖీ చేసిన ఎంపిపి

**నకిరేకల్, జనవరి 5,ప్రభాతవార్త**

నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు శుక్రవారం పట్టణంలోని యస్‌యల్‌బిసి హస్టల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నకిరేకల్ మండలకేంద్రంలోని యస్ యల్ బిసి విద్యాలయాన్ని తఖిచేసి, వసతి ఏర్పాట్ల గురించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి,విద్యలో ప్రతిభచూపించి వున్నతస్థాయిలో నిలవాలని విద్యార్థులను సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

